నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

అమర్‌నాథ్ గుహ వద్ద ఉప్పొంగిన వరద..

శ్రీనగర్, జులై 9: అమర్‌నాథ్ గుహ వద్ద శుక్రవారం సాయంత్రం భారీ వరద వచ్చిన విషయం తెలిసిందే. ఆ వరదకు సంబంధించిన వీడియోలు కొన్ని ట్విట్టర్‌లో షేర్ అవుతున్నాయి. అమర్‌నాథ్ గుహ పైన ఉన్న కొండల్లో భారీ వర్షాలు పడడం వల్ల .. అకస్మాత్తుగా వరద వచ్చిందని, గుహకు ఓ సైడ్ నుంచి భారీ నీటి ప్రవాహం నేరుగా కింద ఉన్న గుడారాలపైకి వచ్చినట్లు ఐటీబీపీ పోలీసులు తెలిపారు.

వరద నీరు కింద వరకు చాలా జోరుగా ప్రవహించింది. ఆ నీటిలో కొందరు యాత్రికులు చిక్కుకున్నారు. వరద ప్రవాహానికి ఇరువైపున భక్తులు అటూ ఇటూ నిలుచుండిపోయారు. బోర్డర్ పోలీసులు అప్రమత్తంగా ఉండి భక్తుల్ని రక్షించారు. దానికి సంబంధించిన వీడియో ఇదే.

హైదరాబాద్ ఆదివారం 10-7-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 275 పేజీలు:6 వెల: రూ.1/-

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, జులై 9: దీంతో వాగులు వంకలు పొంగుతున్నాయి. రోడ్లపై నీరు నిలిచిపోయింది. పలుచోట్ల నీరు ఇండ్లలోకి ప్రవేశించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సూచించారు. ఎడతెరిపి లేని వర్షాలతో ప్రభావితమైన శాస్త్రినగర్, శాంతినగర్, మంచిర్యాల చౌరస్తా, నటరాజనగర్, బుధవారంపేట, హరిజనవాడ, డాక్టర్స్ లేన్‌లో మంత్రి పర్యటించారు.

వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను, నాలాలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు మరో రెండు మూడు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఎలాంటి నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

జూలై 12న హైదరాబాద్‌కు రానున్న రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, జులై 9: ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము ..జులై 12 న హైదరాబాద్ కు రానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ కు ద్రౌపది ముర్ము చేరుకుంటారు. ఈ సందర్భంగా ఆమె బిజెపి ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రాజాసింగ్, రఘునందన్ రావు లను కలవనున్నారు. రీసెంట్ గా విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా హైదరాబాద్ కు రావడం జరిగింది. టీఆర్ఎస్ పార్టీ ఆయనకు గ్రాండ్ గా వెల్ కం చెప్పడం జరిగింది. ఇక ఇప్పుడు ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము రాబోతున్నారు.

దేశంలోనే అత్యున్నత పదవి అయిన భారత రాష్ట్రపతి ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. జులై 18న రాష్ట్రపతి ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో అన్ని పార్టీలు రాష్ట్రపతి ఎన్నికలపైనే ఫోకస్ చేసాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన 64 ఏళ్ల ద్రౌపది ముర్ము.. ఆదివాసీ (ఎస్టీ) సామాజికవర్గానికి చెందిన వారు. ద్రౌపది ముర్ము ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా బైడపోసిలో జన్మించారు. ఝార్ఖండ్ గవర్నర్?గా పనిచేశారు. ద్రౌపది ముర్ము భర్త పేరు శ్యామ్?చరణ్ ముర్ము. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఉపాధ్యాయురాలిగా జీవితం ప్రారంభించిన ద్రౌపది ముర్ము.. అనంతరం రాజకీయాల్లో ప్రవేశించారు. వివాదాలు లేని వ్యక్తిగా గుర్తింపు పొందారు. 2015-2021 వరకు జార్ఖండ్ గవర్నర్‌గా పని చేశారు. జార్ఖండ్ తొలి మహిళా గవర్నర్ అయిన ముర్ము 2000-04 మధ్యలో ఒడిశా రవాణా, ఫిషరీస్ శాఖల మంత్రిగా పని చేశారు.

సాహితీ కిరణం

ప్రపంచరికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ

ఆహ్వానము

సాహితీకిరణం సౌజన్యంతో నిర్వహించిన చిరంజీవి జాహ్నవి కొసరాజు (అన్నతాసి) స్మారక జాతీయస్థాయి కవితలపోటీ బిజేతలకు బహుమతి ప్రదానోత్సవం కవిసమ్మేళనం

ముఖ్యఅతిథి : ఆచార్య కొలకలూరి ఇనాక్
పూర్వ ఉపాధ్యక్షులు,శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు
సంపాదకులు-నేటినిజం

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి
అధ్యక్షులు-శ్రీ త్యాగరాయ గానసభ

సభాప్రారంభకులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు
సంపాదకులు-సాహితీకిరణం

గౌరవ అతిథి : శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
గౌరవ సంపాదకులు-సాహితీకిరణం

ఆత్మీయ అతిథి : శ్రీ రమణ వెలమకన్ని
కవి, విమర్శకులు

సభ & కవిసమ్మేళనం నిర్వహణ : శ్రీ పెద్దూరి వెంకటదాసు
సలహాదారులు-సాహితీకిరణం

బహుమతి ప్రదాత
శ్రీమతి కొసరాజు సాంబాజ్యం
వ్యవస్థాపక అధ్యక్షులు-కొసరాజు ఆర్ట్ జాహ్నవి మెమొరియల్ ఛారిటబుల్ ట్రస్ట్

తేది : జులై 15.2022 శుక్రవారం సా॥6.00 గం॥లకు
వేదిక: శ్రీ త్యాగరాయ గానసభ - కళాసుబ్బారావు కళావేదిక , చిక్కడపల్లి , హైదరాబాద్

శ్రీత్యాగరాయ గానసభ శ్రీమతి కళాశారదార్జునులు ప్రధాన కార్యదర్శి

సాహితీకిరణం శ్రీమతి పాత్తూరి జయలక్ష్మి మేనేజర్ లయన్ డి.వి.రాఘవరెడ్డి వైస్‌ఛైర్మన్

చరిత్రలో నేటినిజం

కం॥ "కేతు"జనంబున సూత్రధారి
భాతిన కళలందు జ్ఞానీ పాండిత్యంబునన్
నీతిన నెలవుగ జేసిన
శ్రీతాళగిరి "విశ్వనాథ రెడ్డి"ని దలతున్ !!
-రాధశ్రీ

(జులై 10 కేతువిశ్వనాథరెడ్డి జనసం...) సెల్: 9494481210

అత్యవసరమైతే తప్ప.. ప్రజలు బయటకు వెళ్లొద్దు.. సీఎం కేసీఆర్

హైదరాబాద్, జులై 9: రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సంబంధిత ప్రభుత్వ శాఖల యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని తక్షణ రక్షణ చర్యలుచేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ను ఆదేశించారు

. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని,వరద ముంపు ప్రాంతాల్లోని అధికారులను, ఎన్డీఆర్ఎఫ్, రిస్క్యూటీంలను అప్రమత్తం చేయాలన్నారు.

మహారాష్ట్రతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ అలర్ట్ వున్ననేపథ్యంలో తాను పరిస్థితులనుఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటానని, పరిస్థితులను బట్టి నేడో రేపో వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహిస్తానని సీఎం కేసీఆర్ తెలిపారు.

రక్షణ చర్యల్లో ప్రజలకు సాయపడుతూ నష్టాలు జరగకుండా చూసుకోవాలని ప్రజా ప్రతినిధులకు సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో అనవసరంగా రిస్కు తీసుకోవద్దని, అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని, తగుస్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సీఎం కేసీఆర్ విన్నవించారు. ఇరిగేషన్ శాఖ అప్రమత్తంగా ఉండాలి

కాగా గోదావరి ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో భారీ ఎత్తున వరదలు వస్తున్నాయని, ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఈనెల 11న ప్రగతి భవన్ లో నిర్వహించ తలపెట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ల రెవెన్యూ సదస్సుల అవగాహన సమావేశంతో పాటు 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించ తలపెట్టిన రెవెన్యూ సదస్సులను మరో తేదీకి వాయిదా వేస్తున్నట్టు సీఎం కేసీఆర్ తెలిపారు.

ఇందుకు సంబంధించిన తేదీలను వాతావరణ పరిస్థితులు చక్కదిద్దుకున్న తర్వాత ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ అన్నారు.

మరో మూడు రోజులు అతిభారీ వర్షాలు.. పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్

హైదరాబాద్, జులై 9:తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవగా.. వాగులు, వంకలు పొంగుతున్నాయి. ప్రాజెక్టులకు వరద పోటెత్తుతున్నది. అయితే, రాష్ట్రంలో మరో మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఉత్తర ద్వీపకల్ప భారత దేశం అంతటా సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఈస్ట్ వెస్ట్ షీర్ జోన్ వ్యాపించి ఉందని ఐఎండీ తెలిపింది.

శుక్రవారం దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్ర ప్రదేశ్ తీరాలకు ఆనుకుని.. వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం తీరంలో ఉన్న ఆవర్తనం ప్రభావంతో శనివారం ఉదయం ఒడిశా, పరిసర ప్రాంతాల్లో అల్పపీడన ప్రదేశం ఏర్పడింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ వరకు విస్తరించి.. ఎత్తుకి వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంపు తిరిగి ఉన్నది. వీటి ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

జగిత్యాల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ అత్యధికంగా నిర్మల్ జిల్లా ముధోల్‌లో 20 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. బైంసాలో 16.8 సెంటీమీటర్లు, జక్రాన్‌పల్లిలో 15.3 సెంటీమీటర్లు, బాసరలో 14.9 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీఎస్ డీపీఎస్ నిజామాబాద్ జిల్లాలో అతిభారీ వర్షాలు కురిశాయి. నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమ్రభీంతో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని టీఎస్ డీపీఎస్ పేర్కొంది.

అమర్‌నాథ్ వరదల్లో 40 మంది మిస్సింగ్.. వెల్లడించిన ఐటీబీపీ పీఆర్వో

శ్రీనగర్, జులై 9: అమర్‌నాథ్ క్షేత్రం వద్ద శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా వరదలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ వరదల్లో సుమారు 15 మంది మరణించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోంది. అయితే వరదల్లో సుమారు 40 మంది వరకు కొట్టుకుపోయి ఉంటారని, వారి సమాచారం ఇంకా తెలియలేదని ఐటీబీపీ పీఆర్వో వివేక్ కుమార్ పాండే తెలిపారు. అమర్‌నాథ్ గుహ వద్ద ప్రస్తుతం వెదర్ క్లియర్‌గా ఉందన్నారు. గాయపడ్డవారిని హెలికాప్టర్ల ద్వారా బేస్ క్యాంప్‌కు తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కాలినడక యాత్రను నిలిపివేశామని, ఎవరు కూడా ముందుకు కదలవద్దు అని హెచ్చరించినట్లు పీఆర్వో వివేక్ తెలిపారు.

అమర్‌నాథ్ ప్రాంతంలో కుంభవృష్టి వల్ల అకస్మాత్తుగా వరదలు వచ్చాయి. నార్తర్న్ రూట్‌లో భక్తుల తరలింపు ప్రక్రియ కొనసాగుతోంది. తమ వద్ద పది మంది ఉన్నారని, అందులో ఇద్దరి తలకు గాయాలయ్యాయని, మరో ముగ్గురికి హైపోథర్మియా ఉన్నట్లు నోడల్ మెడికల్ ఆఫీసర్ మేజర్ పంకజ్ కుమార్ తెలిపారు.

గాయపడ్డవారిని తరలించేందుకు బీఎస్ఎఫ్ ఎంఐ 17 చాపర్‌ను రంగంలోకి దించారు. బల్తాల్‌లోని నీల్‌గ్రాహ్ హెలిప్యాడ్ నుంచి మృతదేహాలను శ్రీనగరలోని బీఎస్ఎఫ్ క్యాంప్‌కు తరలిస్తున్నారు. వాస్తవానికి వాతావరణం సరిగా లేని కారణంగా ఎంఐ 17 హెలికాప్టర్లను కాసేపు ఆపేశారు.

ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత..

హైదరాబాద్, జులై 9:ఎగువన కురుస్తున్న వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. దీంతో అధికారులు జలాశయం గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదిలారు. 0.5 మీటర్ల ఎత్తు మేరకు పది గేట్లను ఎత్తి 30వేలకుపైగా క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గేట్లు ఎత్తివేసిన నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. అలాగే నిర్మల్ గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు సైతం వరద వచ్చి చేరుతున్నది. దీంతో నీటిని అధికారులు దిగువకు వదిలారు.

కడెం నారాయణరెడ్డి జలాయశం తొమ్మిది గేట్లను ఎత్తివేశారు. కడెం జలాయశం పూర్తినీటి మట్టం 700 అడుగులు కాగా.. ప్రాజెక్టులో ప్రస్తుతం నీటిమట్టం 694.175 అడుగులు ఉన్నది. జలాశయానికి ఇన్‌ఫ్లో 64వేల క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 64వేల క్యూసెక్కులుగా ఉన్నది. నిర్మల్ సారంగాపూర్ మండలం స్వర్ణ జలాశయంలోకి వరద కొనసాగుతున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,183 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 1,182 అడుగులున్నది. 3,700 క్యూసెక్కుల వరద ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండగా.. అదేస్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు.

పారిపోయిన శ్రీలంక అధ్యక్షుడు

కొలంబో, జులై 9: శ్రీలంక అధ్యక్షుడు గోటబయ రాజపక్స దేశం విడిచి పారిపోయినట్లుగా తెలుస్తున్నది. ఆ దేశ నేవీ షిప్‌లోకి సూట్‌కేసులను కొందరు వ్యక్తులు హడావుడిగా తరలిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఎస్ఎల్ఎన్ఎస్ గజబాహులో లోడ్ చేసిన సూట్‌కేసులు రాజపక్సవేనని, ఆయన దేశం విడిచి పారిపోయారని స్థానిక మీడియా సంస్థలు పేర్కొన్నాయి. కాగా, ఎస్ఎల్ఎన్ఎస్ సిందూరాల, గజబాహు యుద్ధ నౌకల్లోకి కొందరు ఎక్కారని, ఆ రెండు షిప్‌లు కొలంబో పోర్ట్‌ను వీడాయని పోర్ట్ హార్బర్ మాస్టర్ తెలిపారు. అయితే ఆయా యుద్ధ నౌకల్లో ఎవరెవరు ఉన్నారన్నది వెల్లడించలేదు.

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో శ్రీలంక కూరుకుపోవడంతో ఆ దేశ ప్రజల నిరసనలు తీవ్రమయ్యాయి. శనివారం ఉదయం వేల సంఖ్యలో నిరసనకారులు రాజధాని కొలంబోలోని అధ్యక్షుడు గోటబయ రాజపక్స కార్యాలయం, అధికార నివాసాన్ని ముట్టడించారు. భద్రతా సిబ్బంది కాల్పులు జరిపి నిలువరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో రాజపక్స కార్యాలయం, అధికార నివాసంలోకి నిరసనకారులు చొరబడ్డారు. అధ్యక్షుడి స్విమ్మింగ్ పూల్‌లో కొందరు ఈత కొట్టారు. అలాగే అధ్యక్షుడి కిచెన్‌లోని ఆహారాన్ని మరికొందరు తిన్నారు. అధ్యక్షుడి కార్యాలయం బయట నిరసనకారులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు.

మరోవైపు అధ్యక్షుడి కార్యాలయం, నివాసం ముట్టడి గురించి ముందుగానే నిఘా సమాచారం అందుకున్న ఆ దేశ ఆర్మీ శుక్రవారం రాత్రే అధ్యక్షుడు గోటబయను ఆర్మీ ప్రధాన కార్యాలయానికి తరలించింది. శనివారం నిరసకారులు పెద్ద సంఖ్యలో అధ్యక్షుడి కార్యాలయం, నివాసాన్ని ముట్టడించారు. దీంతో కొలంబో అంతర్జాతీయ విమానాశ్రయానికి గోటబయ కాన్వాయ్‌లోని ఒక వాహనం వచ్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. అలాగే యుద్ధ నౌకలోకి సూట్‌కేసులను హడావుడిగా తరలిస్తున్న వీడియో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు గోటబయ రాజపక్స, శ్రీలంకను విడిచి పారిపోయి ఉంటారన్న వార్తలు వస్తున్నాయి. దీనిపై స్పష్టత లేనప్పటికీ ప్రస్తుతం ఆయన ఎక్కడ ఉన్నారన్నది కూడా తెలియడం లేదు.

రష్యా ట్యాంక్‌లను పేల్చేసిన ఉక్రెయిన్..

కీవ్, జులై 9: రష్యాకు చెందిన తొమ్మిది యుద్ధ ట్యాంక్‌లను ఉక్రెయిన్ పేల్చివేసింది. దానికి సంబంధించిన వీడియోలను ఉక్రెయిన్ రక్షణశాఖ రిలీజ్ చేసింది.

తన ట్విట్టర్ ఖాతాలో ఆ వీడియోలను పోస్టు చేసింది. ట్యాంక్‌లు పేలిన తర్వాత వాటి నుంచి భారీ స్థాయిలో పొగ వచ్చింది. అయితే రష్యా యుద్ధ ట్యాంక్‌లను ఉక్రెయిన్ ఎప్పటికప్పుడు ధ్వంసం చేస్తూనే ఉన్నది. వైమానిక దళ దాడుల్లో ధ్వంసమైన శత్రు ట్యాంక్‌ల సంఖ్య త్వరలోనే రెండు వేలకు చేరుకుంటుందని ఉక్రెయిన్ రక్షణ శాఖ వెల్లడించింది.

అయితే తాజాగా జరిగిన ట్యాంక్‌ల ధ్వంసం ఏ ప్రాంతంలో జరిగిందో చెప్పలేదు. కీవ్‌ను మూడు రోజుల్లోనే చేజిక్కించుకోవాలని చూసిన రష్యా ఎంతో కోల్పోయినట్లు మరో ట్వీట్‌లో ఉక్రెయిన్ రక్షణశాఖ తెలిపింది. ఫిబ్రవరి నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య వార్ నడుస్తున్న విషయం తెలిసిందే.

ముస్లింలకు సీఎం కేసీఆర్ బక్రీద్ శుభాకాంక్షలు

హైదరాబాద్, జులై 9: బక్రీద్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ముస్లిం సోదరి, సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ హా) అన్నారు. భక్తిని, త్యాగ గుణాన్ని బక్రీద్ పండుగ చాటి చెప్తుందని సీఎం తెలిపారు.

జీవితంలో ఎదురయ్యే సమస్యలకు వెరవకుండా, దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని పేర్కొన్నారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందని సీఎం అన్నారు.

నేడు నేచురల్ ఫార్మింగ్ కాన్ క్లేవ్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జులై 9: నేచురల్ ఫార్మింగ్ కాన్ క్లేవ్ ను ఉద్దేశించి 2022వ సంవత్సరం జులై 10వ తేదీ న ఉదయం 11 గంటల 30 నిమిషాల కు వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగం గా, 2022 మార్చి నెల లో జరిగిన గుజరాత్ పంచాయత్ మహాసమ్మేళన్ అప్పుడు తాను ఇచ్చిన ప్రసంగం లో ప్రతి ఊళ్లో కనీసం 75 మంది రైతులు వ్యవసాయాన్ని ప్రాకృతిక విధానం లో చేయడం మొదలుపెట్టాలి అంటూ ఉద్బోధించిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి చూపిన బాట లో , సూరత్ జిల్లా ఒక ఉమ్మడి ప్రయాస ను చేపట్టి, సమన్వయభరితమైనటువంటి చొరవ ను తీసుకొన్నది. అది ఏమిటి అంటే, రైతులు ప్రాకృతిక వ్యవసాయాన్ని స్వీకరించడం లో వారికి జిల్లా లోని సంబంధిత విభిన్న వర్గాల వారు, రైతు సమూహాల వంటి సంస్థలు, ఎన్నికైన ప్రతినిధులు, తలాటీ లు, వ్యవసాయ ఉత్పాదన ల మార్కెటింగ్ కమిటీ (ఎపిఎమ్ సీ) లు, బ్యాంకులు మొదలైనవి అన్నింటిని చైతన్య పరచడం, వాటిలో ప్రేరణ ను కలుగజేయడం అనేదే. తత్పర్యవసానంగా, ప్రతి గ్రామ పంచాయతీ లో కనీసం 75 మంది రైతుల ను గుర్తించి వారు ప్రాకృతిక వ్యవసాయాన్ని స్వీకరించేటట్టు ప్రేరేపణ ను కలిగించి మరి వారికి తగిన శిక్షణ ను కూడా ఇవ్వడం జరిగింది. రైతుల కు 90 వేరు వేరు క్లస్టర్ లలో శిక్షణ ను ఇవ్వడం తో జిల్లా వ్యాప్తం గా 41,000 కు పైగా రైతులు ఈ శిక్షణ ను పూర్తి చేసుకొన్నారు.

ఈ కాన్ క్లేవ్ ను గుజరాత్ లోని సూరత్ లో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. సూరత్ లో ప్రాకృతిక వ్యవసాయాన్ని స్వీకరించి దానిని ఒక విజయ గాథ గా మలచిన వేల కొద్దీ రైతుల తో పాటుగా సంబంధిత ఇతర వర్గాల వారు ఈ కాన్ క్లేవ్ లో పాలుపంచుకోనున్నారు. గుజరాత్ గవర్నరు, గుజరాత్ ముఖ్యమంత్రి లు కూడా ఈ కాన్ క్లేవ్ లో పాల్గొంటారు.

తొలి ఏకాదశికి ముస్తాబవుతున్న ఆలయాలు

హైదరాబాద్, జులై 9: ఆషాఢమాసం శుక్లపక్ష ఏకాదశి ని తొలి ఏకాదశి అని అంటారు. ఈ తొలి ఏకాదశి ఈ నెల 10వ తేదీ ఆదివారం వస్తోంది. విష్ణుమూర్తి పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భంగా ఇది తొలి ఏకాదశి అని పరిగణిస్తారు. రేపు (ఆదివారం) తొలి ఏకాదశి పర్వదినం కావడంతో జంట నగరాలలో పలు ప్రాంతాల్లో ఉన్న వైష్ణవ ఆలయాలు అందంగా ముస్తాబవుతున్నాయి. భక్తులకు ఇబ్బందులు పడకుండా ఆయా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయాలకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆలయాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించి రావాలని కఠిన నిబంధనలు పలు ఆలయాల అధికారులు అమలు చేస్తున్నారు.

సాహిత్యం

ఆహ్వానం

సంగీతం

శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
శ్రీ త్యాగరాయ గానసభ
సంయుక్త ఆధ్వర్యంలో

ప్రముఖ రచయిత
శ్రీ శ్రీష్టి శేషగిరి గారు
రచించిన



నేను కాలాన్ని

కవితా సంపుటి
ఆవిష్కరణ మహోత్సవం

తేది : 13-07-2022 బుధవారం సా॥ 6-00 గం॥లకు
వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, కళాసుబ్బారావు కళావేదిక, హైదరాబాద్

ముఖ్య అతిథి : డా॥ కె.వి.రమణాచారి గారు
తెలంగాణ ప్రభుత్వ సలహాదారు

సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు గారు
సంపాదకులు, నేటినిజం దినపత్రిక

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి గారు
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

ఆత్మీయ అతిథి : శ్రీ పాత్తూరి సుబ్బారావు గారు
సంపాదకులు, సాహితీ కిరణం

పుస్తక పరిచయం : డా॥ లలితవాణి గారు, ప్రముఖ విద్యావేత్త

శ్రీమతి కళా శారద, కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ | బండారుపల్లి రామచందర్ రావు, అధ్యక్షులు, మానస ఆర్ట్స్ | కోకా భవాని, కన్వీనర్, మానస ఆర్ట్స్ | రఘుశ్రీ, కార్యదర్శి, మానస ఆర్ట్స్, 9247108893

రష్యన్ పరిశోధకులపై యుద్ధ దుష్ప్రభావం?!

రష్యన్ వ్లాదిమిర్ పుతిన్ 24 ఫిబ్రవరి 2022న ఉక్రెయిన్‌పై ప్రారంభించిన దురాక్రమణ ప్రయత్నంతో మె?దలైన యుద్ధం నాలుగున్నర నెలలు దాటుతోంది. ఈ యుద్ధం తెచ్చిన ప్రపంచ భౌగోళిక రాజకీయ మార్పులతో అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలపై భారీగా పడుతున్నది. 1945లో జరిగిన ప్రథమ ప్రపంచ యుద్ధం తరువాత యూరోప్ దేశాల్లో ఇలాంటి యుద్ధం ఎన్నడూ జరగలేదు. యూయస్ నేతృత్వంలోని నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలుస్తూ, రష్యాపై పలు తీవ్ర ఆర్థిక సంబంధ ఆంక్షలు విధిస్తూ, యుద్ధం కొనసాగడానికి ఆజ్యం పోస్తున్నాయి. రష్యాతో పశ్చిమ దేశాలు విమానయాన నిషేధాలు విధించే వరకు వెళ్లడంతో రోజు రోజుకు యుద్ధ పరిణామాలు ప్రమాదకరంగా మారడం, రష్యా దాడులను తీవ్రతరం చేయడం, నాటో దేశాల సహాయంతో ఉక్రెయిన్ సమర్థవంతంగా ప్రతిఘటించడం చూస్తున్నాం.

ఉక్రెయిన్‌తో కలిసి పశ్చిమ (నాటో) దేశాలు ఓ వైపు రష్యా మరో వైపు నిలుస్తూ యుద్ధం కొనసాగడంతో ఈ రెండు వర్గాల మధ్య రష్యన్ విద్యావేత్తలు (అకడమిషియన్స్), శాస్త్రసాంకేతిక పరిశోధకులు (రీసర్చర్స్) నలిగి పోవడం అత్యంత విచారకరం. పుతిన్ ప్రకటించిన యుద్ధంతో ఎలాంటి సంబంధం లేని రష్యన్ పరిశోధకులు, విద్యావేత్తలు ప్రభావితం కావడం ప్రపంచ శాస్త్ర విజ్ఞాన ప్రగతికి విఘాతమనే చెప్పాలి. గతంలో నిర్వహించిన బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) దేశాల సమావేశంలో వాతావరణ మార్పులు, శక్తి, ఆరోగ్యం, ఔషధాలు, ఖగోళ శాస్త్ర రంగాల్లో సహకారం పెంచుకుంటూ అందరికీ సత్వర కోవిడ్ వ్యాక్సీన్ లభ్యతకు మేధో హక్కుల నియమాలను సవరిస్తూ, సాంకేతిక వినిమయానికి బాటలు వేయడం మనకు తెలుసు. జీవవైవిధ్యం, వాతావరణం, ఆహార భద్రత అంశాల్లో విషయ వినిమయం చేసుకుంటూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను 2030 నాటికి అధిగమించడానికి ఏకాభిప్రాయానికి వచ్చారు.

2021 ఏడాదిలో 50 శాతం రష్యన్ పరిశోధనా వ్యాసాలు యూరోప్, యూయస్ దేశాల సమన్వయ సహకారంతో ప్రచురితం కావడం ఇప్పటి వరకు జరుగుతోంది. నేడు యుద్ధం కారణంగా రష్యన్ పరిశోధకులు, విద్యావేత్తల వ్యాసాలను విదేశీ జర్నల్స్‌లో ప్రచురించడాన్ని నిషేధించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రపంచ దేశాలను కోరుతున్నారు. రష్యాలో జరుగుతున్న పరిశోధనలను ప్రముఖ విదేశీ జర్నల్స్‌లో ముద్రించకుండా ప్రపంచ దేశాలు బహిష్కరించడం శాస్త్ర ప్రమాణాలకు విరుద్ధంగా తోస్తున్నది. రష్యన్ పరిశోధకుల పట్ల అధిక ప్రపంచ దేశాల పరిశోధక సంస్థలు వివక్ష చూపడం విస్మయాన్ని కలిగిస్తున్నది. ఈ పరిణామాలతో రష్యా, చైనాల మధ్య బంధం మరింత బలపడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే సాంకేతిక, న్యూక్లియర్ ఫిజిక్స్, అంతరిక్ష, బాలిస్టిక్ టెక్నాలజీ రంగాల్లో రష్యా పరిశోధన బృందాలతో చైనా కలిసి పని చేయడం ప్రారంభమైంది. పరిశోధనల్లో రాజకీయం చేరితే ప్రపంచ సాంకేతిక ప్రగతి మందగించడం సహజంగా జరుగుతుందని మరువరాదు. బ్రిటీష్ మెడికల్ జర్నల్, జర్నల్ ఆఫ్ మాలిక్యులార్ స్ట్రక్చర్స్, జర్నల్ ఆఫ్ ఫిజికల్ రివ్యూ సి లాంటి అనేక జర్నల్స్ ఇప్పటికే రష్యా పరిశోధనా వ్యాసాలను ముద్రణకు పరిశీలించడాన్ని వ్యతిరేకించడం జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

2018లో 82,000 రష్యా పరిశోధనా వ్యాసాలు పలు జర్నల్స్‌లో అచ్చు అయ్యాయి. ప్రతి ఏట ఈ వ్యాసాల సంఖ్య 10 శాతం వరకు పెరుగుతూ ఇండియా తరువాత రెండవ స్థానంలో రష్యా ఉండేది. ప్రపంచ మానవాళి జీవితాలను సరళతరం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు నిర్విరామం కృషి చేస్తున్నారు. ఇలాంటి నిస్వార్థ రష్యా విద్యావేత్తలు, పరిశోధకులను యుద్ధ కారణ నిషేధాల పేరుతో సంకెళ్లు వేయడం గర్హనీయం, ఆక్షేపణీయం. పరిశోధకులు ప్రజల పక్షపాతులు, ప్రజాసంక్షేమానికి బాటలు వేసే ధీరులు. వీరి మేధస్సును జనహితం కోసం వాడుకుందాం, వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

హర్యానా మరియు ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని ఫార్మాస్యూటికల్ తయారీదారులు మరియు పంపిణీదారులు

న్యూఢిల్లీ, జులై 9: రియల్ ఎస్టేట్ అభివృద్ధి, ఫార్మాస్యూటికల్ తయారీ, పంపిణీ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక సంస్థ పై ఆదాయం పన్ను శాఖ 29.06.2022 న దాడి చేసి సోదాలు నిర్వహించింది. హర్యానా మరియు ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ఉన్న సంస్థకు చెందిన 25 ప్రాంగణాల్లో సోదాలు జరిగాయి.

సంస్థ పాల్పడిన చట్టవిరుద్ధ కార్యక్రమాలకు సంబంధించిన రుజువులను అధికారులు విడి కాగితాలు, డిజిటల్ డేటా రూపంలో గుర్తించారు. ఈ పత్రాలు, సమాచారాన్ని పరిశీలించిన అధికారులు సంస్థ నగదు రూపంలో ఫార్మాస్యూటికల్ ఔషధాలను విక్రయించి లెక్కల్లో చూపలేదని అధికారులు నిర్ధారించారు. నగదు రూపంలో పెద్ద మొత్తంలో కొనుగోళ్లు చేయడం, వేతనాలు చెల్లించడం, ఇతర ఖర్చులు చేసిందని అధికారులు గుర్తించారు. ఆఫ్ఘనిస్తాన్‌కు ఔషధాలను విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని హవాలా రూపంలో నగదుగా వచ్చిన ఆదాయాన్ని లెక్కల్లో చూపకుండా విడి కాగితాలపై ఉంచినట్టు లావాదేవీల్లో సంబంధం ఉన్న సంస్థ అధికారి అంగీకరించారు. హవాలా రూపంలో దాదాపు 25 కోట్ల రూపాయల వ్యాపారం జరిగినట్లు స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ సమాచారాన్ని విశ్లేషించిన ఆదాయం పన్ను శాఖ అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ) రంగంలో లావాదేవీలు నిర్వహిస్తున్న ఫార్మా సంస్థ లో 94 కోట్ల రూపాయల విలువ చేసే మిగులు నిల్వలను అధికారులు గుర్తించారు.

లెక్కలు చూపని నగదును స్థిరాస్తి కొనుగోలు, ఔషధాల తయారీ సౌకర్యాల విస్తరణలో పెట్టుబడి పెట్టినట్లు అధికారులు గుర్తించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న సంస్థ అనుబంధ సంస్థలు పుస్తకాల్లో చూపకుండా నగదు రూపంలో ఆస్తులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సదరు లావాదేవీల్లో మూలధన లాభాలను దాచి పెట్టేందుకు సంస్థ సెక్యూరిటీ మార్కెట్ లో నకిలీ దీర్ఘ కాల/ స్వల్పకాలిక మూలధన నష్టాలు చూపించింది. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో సంస్థ బినామీల పేరిట స్థిరాస్తులను కొనుగోలు చేసిందని అధికారుల సోదాల్లో వెల్లడయింది.

ఇంతవరకు లెక్కలు చూపని 4.2 కోట్ల రూపాయల నగదు, నాలుగు కోట్ల రూపాయల విలువ చేసే ఆభరణాలు/బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గ్రీన్ ఇండియా చాలెంజ్.. మొక్కలు నాటిన వంశీకృష్ణ

హైదరాబాద్, జులై 9:రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో మహాన్యూస్ ఎండీ మారేళ్ల వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌ను కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాన్ని చేపట్టి, రికార్డులు సృష్టిస్తున్న ఎంపీ సంతోష్‌కు అభినందనలు తెలిపారు. మొక్కలను నాటి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సీజన్‌ను అందించడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని వంశీకృష్ణ కొనియాడారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ జిల్లాల్లో మొక్కలు నాటాలని ఉద్యోగులకు సూచించారు.



రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రణాళిక చేయాలి ...!

-ఆగస్టు 15లోగా వంద శాతం ప్లాంటేషన్ పూర్తి కావాలి.
-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ .

సంగారెడ్డి, జూలై 8 (నేటి నిజం ప్రతినిధి) ఈ నెల 15 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రణాళిక తో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తహసీల్దార్లకు సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి నిర్వహించే రెవెన్యూ సదస్సులకు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రతి మండలములోని గ్రామాలను 3 భాగాలుగా విభజించి మూడు రోజులకు మించకుండా రెవెన్యూ సదస్సులను మండల హెడ్ క్వార్టర్ లో నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కావాల్సిన బృందాన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

రెవిన్యూ సదస్సుల నిర్వహణకు అనువైన భవనం గుర్తించాలని, సదస్సులకు వచ్చే రైతులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. వెరిఫై చేయడానికి అన్ని రిలవెంట్ రికార్డులను అక్కడికి తీసుకువెళ్లాలని, దరఖాస్తులకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, రసీదు ఇవ్వాలని సూచించారు.

ధరణిలో పెండింగ్ కేసులు పరిష్కరించే దిశగా దృష్టి సారించాలన్నారు. తమ పరిధిలో చేయగలిగినవి చేయాలని సూచించారు. ధరణిలో ఉన్న ఆప్షన్స్ గురించి, కొత్తగా వచ్చిన ఆప్షన్స్ గురించి రైతులకు తెలపాలన్నారు. ధరణిలో ఏఏ మోడల్స్ లో ఎన్ని చేశాం, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయన్న నివేదికను అందజేయాలని సూచించారు.జీవో 58 కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలన , విచారణ పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు గ్రామీణ యువతకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని ఆయా గ్రామాలలో చేపట్టిన క్రీడా ప్రాంగణాలను ఒక ఎకరా స్థలంలో ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా ప్రాంగణాల కోసం వెంటనే అనువైన స్థలాన్ని ఇవ్వాలని తహసిల్దార్లకు సూచించారు. మండలం వారీగా ఇంకా కొన్ని ప్రాంగణాలకు స్థలాలను స్వాధీనం చేయని తాసిల్దారులు వెంటనే స్థలాన్ని గుర్తించి స్వాధీనం చేయాల్సిందిగా ఆదేశించారు.

అనంతరం ప్లాంటేషన్ పై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ భవనంలో ఉన్న ప్రతి రెవెన్యూ కార్యాలయాలలో మొక్కలు నాటేందుకు ప్రణాళిక చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

మల్టీ లేయర్ ప్లాంటేషన్, పట్టణ ప్రకృతి వనం ను కలెక్టరేట్ కాంప్లెక్స్ లో గల ఖాళీ స్థలంలో మోడల్ గా ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని డిఆర్ఓ రాధికా రమణికి సూచించారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో నూటికి నూరు శాతం ప్లాంటేషన్ చేసేలా శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లో వాచ్ అండ్ వార్డును పెట్టాలని డీఈఓ కు సూచించారు.

ప్రతి అంగన్వాడి కేంద్రంలో కనీసం ఐదు మొక్కలు న్యూట్రిషన్, పండ్ల మొక్కలను పెట్టాలని, అదేవిధంగా పీహెచ్సీలు, యు హెచ్ సి, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆస్పత్రిలో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ ప్లాంటేషన్ చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. ప్రభుత్వ భవనాల్లో ఉన్న అన్ని ఎంపీడీవో కార్యాలయాలలో, రైతు వేదికల ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని ఆయా అధికారులకు సూచించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో డీఎఫ్ఓ కార్యాలయంలో హరితవనం క్రియేట్ చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో లక్ష్యాన్ని ముంచి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డి ఆర్ డి ఓ పిడి , డిఆర్ఓ రాధికారమని, జడ్పీ సీఈవో, వ్యవసాయ శాఖ జేడి, మున్సిపల్ కమిషనర్లు, డి ఎం అండ్ హెచ్ ఓ, డిఇఓ, అటవీశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, కలెక్టరేట్ ఎ ఓ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ధరణి అంశాలపై కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్

సంగారెడ్డి, జూలై 8 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రణాళిక, అవసరమైన ఏర్పాట్లు, తదితర బృందాల వివరాలతో కూడిన సమగ్ర సమాచారంతో సీఎం కేసీఆర్ సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి సి ఎస్ సోమేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ధరణి మాడ్యుల్స్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. జీవో 58 కింద వచ్చిన దరఖాస్తుల ప్రాథమిక విచారణ ప్రక్రియ వంద శాతం పూర్తిచేయాలన్నారు.

జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో మూడు రోజులకు మించకుండా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని సి ఎస్ సూచించారు. రెవెన్యూ సదస్సులు విశాలమైన వేదికల్లో నిర్వహించాలని, కంప్యూటర్లు, ప్రింటర్, జిరాక్స్ మిషన్, కౌంటర్లు, మొబైల్ మీసేవ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ గురుకుల పాఠశాలలు మంజూరైన ప్రాంతాల్లో స్టడీ సర్కిల్ ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రతి జిల్లాలో ఆగస్టు 15 నాటికి స్టడీ సర్కిల్ ను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని సూచించారు.

ధరణి వెబ్ సైట్ లో ఉన్న మాడ్యుల్స్ ను పిపిటి ద్వారా సీఎస్ అధికారులకు వివరించారు, దరఖాస్తులోని ఆధారాలను పరిశీలించి, అందుబాటులో ఉన్న కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో 27 మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ కోసం 6 బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, 5 టీమ్ లకు 5 మండలాల చొప్పున, ఒక టీం నకు రెండు మండలాలు కేటాయించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ సేవలను రెవిన్యూ సదస్సులలో వినియోగించుకోనున్నట్లు సి ఎస్ కు తెలిపారు. గ్రామాల వారిగా షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ఇవ్వడంతో పాటుగా స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుల కోసం అవసరమైన ప్రణాళిక తయారు చేస్తామని కలెక్టర్ వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి, డి ఆర్ డి ఓ రాధికారమని, ఆర్డీఓ లు, తహశీల్దార్లు, కలెక్టరేట్ ధరణి సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాలను స్థితిగతులను సమీక్షించిన కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్

న్యూఢిల్లీ, జులై 9: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కార్యకలాపాలు, స్థితిగతులను కేంద్ర పర్యాటక, రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ నిన్న హైబ్రిడ్ మోడ్‌లో సమీక్షించారు. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు శ్రీ జ్ఞాన్ భూషణ్, నోయిడాలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్లు హాజరయ్యారు.

శ్రీ భూషణ్ సంస్థ నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాల గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఐహెచ్ఎం నిర్వహిస్తున్న విద్య సంబంధిత కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలను ప్రిన్సిపాళ్లు వివరించారు.

శ్రీ అజయ్ భట్ జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగా కూడా ఐహెచ్ఎంల విద్యా పనితీరు, వస్తున్న ర్యాంకింగ్ లను ప్రశంసించారు. దేశ నిర్మాణంలో ఐహెచ్ఎంల విలువైన సహకారానికి తన అభినందనలు తెలిపారు. మహమ్మారి పరిస్థితిలో కూడా ప్రతి ఇన్స్టిట్యూట్ చురుకుగా పాల్గొనడాన్ని ప్రశంసించారు.

భవిష్యత్తులో ఇన్‌స్టిట్యూట్‌ల అడ్మిషన్, ఆర్థిక బలం మెరుగుపడుతుందని శ్రీ భట్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో ప్రిన్సిపాళ్లు పని చేయాలనీ ఆయన సూచించారు.

ఎల్ఓసి అందజేసిన మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి జూలై, 9 (నేటినిజం ప్రతినిధి): కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన జంగం మహేష్ కుమార్ కు ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున ముందస్తు చికిత్స కోసం రూ.3 లక్షలు ఎల్ఓసి ని అందజేస్తున్నట్టు మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ తెలిపారు. ఎల్ఓసి అందజేసిన కార్యక్రమంలో జడ్పిటిసి పద్మావతి పాండు రంగం, ఎంపిటిసి ల ఫోరమ్ మండలం అధ్యక్షులు విజయభాస్కర్, రైతు బంధు మండల అధ్యక్షులు మల్లేశం రెడ్డి, టీఆరెఎస్ మండల అధ్యక్షులు మ్యాకం విఠల్, వైస్ ఎంపిపి లక్ష్మి రాంచందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రభు దాస్, వార్డు సభ్యులు శేఖర్ స్వామి, పాండు, నాయకులు ప్రేమనందం, రవీందర్, సంగారెడ్డి సోషల్ మీడియా టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ పాల్గనూరి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

బీజేపీ పాలనలో రైతులకు అన్యాయం : మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, జులై 9: బీజేపీ పాలనలో రైతులకు అన్యాయం జరుగుతోందని మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. జగిత్యాల జిల్లా మల్యాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొరండ్ల నరేందర్‌రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ రైతులకు పెట్టుబడి సాయంగా రైతుబంధు, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే కుటుంబానికి భరోసానిచ్చేందుకు రైతుబీమా పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. అయోమయంలో ఉన్న రైతాంగానికి చేయూతనిచ్చేందుకు సీఎం కేసీఆర్ ధాన్యం కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. కేంద్రం సహకరించకున్నా వడ్లను కొనుగోలు చేసేది లేదని చెప్పినప్పటికీ కేవలం రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతోనే రైతుపక్షపాతిగా సీఎం మరోసారి ధాన్యం కొనుగోలు చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలు ద్వారా సుమారుగా రూ.1200కోట్ల నష్టం వస్తుందని తెలిసినా రైతుల కోసం పరితపించే సీఎం కేసీఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, ఈ విషయంలోనే అర్థం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రతి ఇంటికి ఏదో ఒక రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠధామాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ అధ్యక్షురాలు దావ వసంత తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అసరాగా మంత్రి పువ్వాడ

– మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆర్థిక సహాయం 5వేల రూపాయిల నగదును అందించిన పిఏ చిరుమామిళ్ల రవికిరణ్

ఖమ్మం, జులై 9: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాణోత్ శ్రీను మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశం మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ల రవికిరణ్ పరామర్శించి తమ ప్రగాఢసానుభూతి తెలియజేశారు. మృతుడి చిత్రపటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాణోతు శ్రీను కుటుంబం కు పువ్వాడ ఫౌండేషన్ ద్వారా మంత్రి ఆర్థిక సహాయం అందజేశారు.

పరామర్శించిన వారిలో సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరునాయక్, తెజావత్ లాల్, బానోత్ నంద, బాలాజీ, రాందాసు, బానోతు సైదా తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎస్టీపీ ప్లాంట్లు.. నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు

హైదరాబాద్, జులై 9:రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మురుగు జల శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ)లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పర్యావరణ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు ప్రభుత్వం ఈ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు చొరవతో తొలివిడతగా రాష్ట్రవ్యాప్తంగా 20 ప్రధాన ఆసుపత్రుల్లో ఎస్టీపీలను నిర్మించనున్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.134.46 కోట్లు మంజూరు చేసింది. ఇందులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాటా రూ.52.59 కోట్లు ఉన్నాయి. ఎస్టీపీలను ప్రభుత్వం అత్యాధునిక హైబ్రిడ్ యాన్యువిటీ మోడల్ (హెచ్ఏఎం)లో నిర్మిస్తోంది. రానున్న నెల రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనున్నారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. నిర్మాణ సంస్థలే పదేండ్ల పాటు ప్లాంట్లను నిర్వహించనున్నాయి.

హైదరాబాద్‌లోని గాంధీ, ఉస్మానియా, టిమ్స్, నీలోఫర్ ఆసుపత్రులతో పాటు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యపేట, నల్గొండ, ఆదిలాబాద్ రిమ్స్, సంగారెడ్డి, వనపర్తి, మంచిర్యాల, మహబూబాబాద్, జగిత్యాల, రామగుండం, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్ కర్నూల్, సిద్దిపేట మెడికల్ కాలేజి, ఖమ్మం, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఆస్పత్రుల నుంచి వివిధ రూపాల్లో విడుదలయ్యే వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా బయటకు విడుదల చేయడం వల్ల పర్యావ్యవరణం కలుషితమవుతోంది. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్స్, పేషంట్ల బెడ్ షీట్స్ ఉతికే సమయంలో, వార్డులను శుభపరిచే సమయంలో వచ్చే వ్యర్థ జలాలను ముందుగా డిసిన్ఫెక్టు చేసి ఎస్ టి పి లకు పంపుతారు. అక్కడ నీటిని శుద్ధి చేసి, పునర్వినియోగించుకునే విధంగా లేదా బయటికి వదులుతారు. ఇలా చేయడం వల్ల నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటాయి.

యాదాద్రిలో వైభవంగా స్వాతి నక్షత్ర పూజలు

యాదాద్రి, జులై 9: యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువ జామునే స్వయం భువులను కొలిచిన అర్చకులు ప్రధానాలయ ముఖ మండపంలో కవచమూర్తులకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా 108 కలశాలకు పూజలు నిర్వహించారు. పంచసూక్త పఠనంతో హోమం నిర్వహించి ఉత్సవ మూర్తులను, ప్రతిష్ఠ అలంకార మూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను రథసేవలో తీరిదిద్ది ప్రధానాలయం మండపంలో ఊరేగించనున్నారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు వేకువ జామునే కొండ చుట్టూ గిరి ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ పాతగుట్ట ఆలయంలో స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

మారేడ్‌పల్లి సీఐ నాగేశ్వరరావుపై సస్పెన్షన్ వేటు..

హైదరాబాద్, జులై 9:మారేడుపల్లి సీఐ నాగేశ్వర్ రావుపై అత్యాచారం, కిడ్నాప్ ఆరోపణలతో కేసు నమోదైన సంగతి తెలిసిందే. మహిళను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మారేడ్‌పల్లి సీఐ నాగేశ్వరరావుపై పోలీసు శాఖ సస్పెన్షన్ వేటు వేసింది.

ఆయన్ని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీపీ ఆనంద్ ఈరోజు ఉత్తర్వులు జారీచేశారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ లో నమోదైన కేసుకు సంబంధించి రాచకొండ పోలీస్ కమిషనర్ నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా సీఐని సస్పెండ్ చేసినట్లు సీపీ కార్యాలయం వెల్లడించింది.

బాధితుల కథనం ప్రకారం.. నాగేశ్వర్ రావు ఈనెల 7వ తేదీన హస్తినాపురం శ్రీ వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్న ఓ మహిళ ఇంటికి వెళ్లాడు. రాత్రి సమయంలో భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లిన వెంటనే వారి ఇంట్లోకి సీఐ ప్రవేశించాడు.

భర్త తిరిగొచ్చే వరకు భార్యపై సీఐ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. తన భార్యపై అత్యాచారం చేస్తున్న సీఐని అడ్డుకున్నాడు. దీంతో బాధితురాలి భర్తను సీఐ రివాల్వర్‌తో బెదిరించాడు. అర్ధరాత్రి సమయంలో ఆ దంపతులిద్దరిని కారులో ఎక్కించుకుని ఇబ్రహీంపట్నం వైపు బయల్దేరాడు.

అయితే కారు రోడ్డుప్రమాదానికి గురవడంతో.. సీఐ నుంచి దంపతులిద్దరూ తప్పించుకుని, వనస్థలిపురం పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

2022 కామన్‌వెల్త్ క్రీడలకు వెళ్తున్న భారత బృందానికి ఘనంగా వీడ్కోలు!

న్యూఢిల్లీ, జులై 9: యునైటెడ్ కింగ్‌డమ్‌లోని బర్మింగ్‌హ్యామ్‌లో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడోత్సవానికి వెళ్లే భారత జట్టు క్రీడాకారుల బృందానికి ఈ రోజు ఢిల్లీలో జరిగిన వీడ్కోలుకార్యక్రమంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ పాలుపంచుకున్నారు. దేశంలో ఒలింపిక్ క్రీడాంశాల పర్యవేక్షణా సంస్థ అయిన భారత ఒలింపిక్ సంఘం (ఐ.ఒ.ఎ.) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

కేంద్ర హోమ్, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయమంత్రి నిశీత్ ప్రమాణిక్, భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్.ఎ.ఐ) డైరెక్టర్ జనరల్ సందీప్ ప్రధాన్, ఐ.ఒ.ఎ. తాత్కాలిక అధ్యక్షుడు అనిల్ ఖన్నా తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కామన్వెల్త్ క్రీడోత్సవానికి వెళ్తున్న 215మంది బృందంలో 2020లో టోక్యో ఒలింపిక్ క్రీడల పతక విజేతలు బైరంగ్ పూనియా, పి.ఆర్. శ్రీజేష్, మన్‌ప్రీత్ సింగ్, లవ్లీనా బోర్గోహెయిన్ తదితరులు ఉన్నారు. ఒలింపిక్ పతక విజేతలు సాక్షీ మాలిక్, పరుగు, స్ప్రింట్ స్టార్ దుతీ చంద్, హిమాదాస్, ఆసియన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల స్వర్ణపతక విజేత శివా తపా, బాక్సర్ అమిత్ పంఘాల్ తదితర ప్రముఖులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా క్రీడాబృందానికి చెందిన కిట్లను ఆవిష్కరించారు. కామన్‌వెల్త్ క్రీడలకు వెళ్లే బృందానికి ప్రధాన స్పాన్సార్‌గా జె.ఎస్.డబ్ల్యు. ఇన్‌స్పైర్ సంస్థను కూడా ఐ.ఒ.ఎ. చేర్చింది. సెర్మోనియర్ కిట్టింగ్ భాగస్వామ్య సంస్థగా మాన్యవర్ సంస్థకు అవకాశం కల్పించారు. అడిడాస్ సంస్థకు అధికారిక ఫుట్‌వేర్ సంస్థగా భాగస్వామ్యం కల్పించారు.

వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత్వంతో భారతీయ క్రీడా రంగం ప్రపంచ స్థాయిలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరకుందన్నారు. "గత ఒలిపింక్ క్రీడోత్సవంలో మన జట్టు ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించింది. మన క్రీడాకారుల మెరుగైన ప్రతిభను ఇటీవలి కాలంలో మన కళ్లతో వీక్షిస్తున్నాం. చారిత్రాత్మకమైన థామస్‌కప్ గెలుచుకోవడం కూడా గొప్ప విషయం." అని ఆయన అన్నారు.

"కామన్‌వెల్త్ క్రీడోత్సవానికి పంపుతున్న మనం పంపుతున్న భారత జట్టు ఇదివరకు ఎన్నడూ లేనంత మెరుగైనది. బలమైనది. ప్రపంచ క్రీడా వేదికపై మన క్రీడాకారులు ఎన్ని పతకాలు గెలుచుకుంటారన్న అంశంతో సంబంధం లేకుండా, ప్రపంచ వేదికపై వారు, మనదేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టగలరని నా విశ్వాసం. వారు ఎన్ని పతకాలు గెలుస్తారన్నది ముఖ్యం కాదు. వారంతా మనకు గర్వకారణం. జయాపజయాలతో సంబంధం లేకుండా దేశం యావత్తూ వారికి మద్దతు అందిస్తోంది. వారు విజయం సాధించాలన్నదే మన ఆకాంక్ష." అని కేంద్రమంత్రి ఠాకూర్ అన్నారు.

కామన్‌వెల్త్ క్రీడల్లో తలపడేందుకు వెళ్లే భారత జట్టులో పురుషులు, మహిళలు దాదాపు సమతూకంతో ప్రాతినిధ్యం వహించడం తనకు చాలా సంతోషం కలిగిస్తోందని ఆయన అన్నారు. ఈ క్రీడా బృందంలో 108మంది పురుషులు, 107మంది మహిళలు ఉన్నారన్నారు. ఐ.ఒ.ఎ. ప్రధాన కార్యదర్శి రాజీవ్ మెహతా మాట్లాడుతూ, "కామన్‌వెల్త్ క్రీడల్లోమన క్రీడా బృందం తమ ప్రతిభను చక్కగా ప్రదర్శించగలదని మా విశ్వాసం. వారికి ఇచ్చిన శిక్షణ, సన్నాహాలు అగ్రశ్రేణిలో ఉన్నాయి. బర్మింగ్‌హ్యామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో మనం అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించేందుకు గల అవకాశాలన్నింటినీ వినియోగించుకునేందుకు భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ గట్టిగా కృషి చేశాయి. ఇందుకు నేను సవినయంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ క్రీడలనుంచి ఘన విజయంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. మన క్రీడాకారులకు, కోచ్‌లకు, సహాయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను." అన్నారు.

బర్మింగ్‌హ్యామ్ కామన్‌నెల్త్ క్రీడల్లో పతకాలు గెలిచే క్రీడాకారులకు ఐ.ఒ.ఎ. తరఫున నగదు పురస్కారాలను రాజీవ్ మెహతా ఈ సందర్భంగా ప్రకటించారు. స్వర్ణపతక విజేతలకు రూ. 20లక్షలు, రజత పతక విజేతలకు రూ. 10లక్షలు, కాంస్య పతక విజేతలకు ఏడున్నర లక్షల రూపాయలను నగదు పురస్కారంగా అందించనున్నట్టు ఆయన ప్రకటించారు. క్రీడోత్సవం జరిగే బర్మింగ్‌హ్యామ్ వాతావరణానికి అలవాటు పడేందుకు, సన్నాహక శిక్షణకు వీలుగా క్రీడా బృందంలో కొందరు సభ్యులు ఇప్పటికే యునైటెడ్ కింగ్‌డమ్ చేరుకున్నారు. వృత్తిపరంగా తమకు అప్పగించిన బాధ్యతల్లో చేరిన మరికొంతమంది క్రీడాకారులు అక్కడనుంచి నేరుగా బర్మింగ్‌హ్యామ్ చేరుకోనున్నారు.ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో గతంలో నాలుగేళ్ల కిందట జరిగిన కామన్‌వెల్త్ క్రీడల్లో భారతదేశం 26 స్వర్ణపతకాలతో పాటు మొత్తం 66పతకాలను సొంతం చేసుకుని, మూడవ స్థానాన్ని సాధించింది. ఈ క్రీడల్లో మొదటి స్థానాన్ని ఆస్ట్రేలియా, రెండవ స్థానాన్ని ఇంగ్లండ్ సాధించాయి. గత కామన్‌వెల్త్ క్రీడల్లో బాడ్మింటన్, బాక్సింగ్, షూటింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, కుస్తీ (రెజిలింగ్) వంటి ఆరు క్రీడాంశాల్లో 90శాతం స్వర్ణ పతకాలను అంటే, 26 స్వర్ణపతకాల్లో ఇరవై ఐదింటిని భారతదేశం సొంతం చేసుకుంది. అలాగే, అథ్లెటిక్స్, పారా స్పోర్ట్స్, స్క్వాష్ క్రీడల్లో కూడా భారతదేశం పతకాలు గెలుచుకుంది.గోల్డ్‌కోస్ట్ క్రీడల్ల షూటింగ్ పోటీల్లో భారతదేశం 16పతకాలు గెలుచుకుంది. వాటిలో 7 స్వర్ణపతకాలు ఉన్నాయి. అయితే, ఈ సారి కామన్‌వెల్త్ క్రీడల్లో మాత్రం షూటింగ్ పోటీలకు ప్రాతినిధ్యం లేదు. కానీ, తొలిసారిగా ఈ క్రీడల్లో భాగంగా చేర్చిన మహిళా క్రికెట్‌లో భాతదేశం తన సత్తాను చాటుకునే అవకాశం ఉంది. దీనికి తోడు, బాడ్మింటన్, బాక్సింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెసిలింగ్ క్రీడల్లో భారత క్రీడాకారులు సంప్రదాయపరంగా బలంగా ఉంటారు. ఇటీవలి కాలంలో సాధించిన ఫలితాలను పరిగణనలోకి తీసుకున్నా, షూటింగ్ పోటీల తొలగింపుతో తలెత్తే నష్టాన్ని భారత్ పూడ్చుకునే అవకాశం ఉంది.

దీనికి తోడు, బాడ్మింటన్, బాక్సింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజిలింగ్ క్రీడల్లో గట్టిజట్టుగా కొనసాగుతున్న భారతదేశం, ఇటీవలి కాలంలో కంటే ఇపుడు మరింత బలంగా రూపుదిద్దుకుంది. ఇటీవలి కాలంలో సాధించిన ఫలితాలను పరిశీలించినపుడు ఇదే విషయం అర్థమవుతుంది.

కామన్‌వెల్త్ క్రీడోత్సవానికి వెళ్లే భారతబృందానికి అదానీ స్పోర్ట్స్‌లైన్ సంస్థ ప్రధాన స్పాన్సార్‌గా వ్యవహరిస్తోంది. జె.ఎస్.డబ్ల్యు. ఇన్‌స్పైర్ సంస్థ ప్రిన్స్‌పల్-కిట్టింగ్ స్పాన్సార్‌గా ఉంది. హెర్బల్‌లైఫ్ అఫిషియల్ న్యూట్రిషన్ భాగస్వామ్యసంస్థగా, మాన్యవర్ సంస్థ సెరిమోనియల్ కిట్టింగ్ పార్ట్‌నర్‌గా, అడిడాస్ కంపెనీ ఫర్మామెన్స్ ఫుట్‌వేర్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్నాయి. ఇనాక్స్-అమూల్ సంస్థలు అసోసియేట్ స్పాన్సార్లుగా, హైడ్రేషన్ పార్ట్‌నర్స్‌గా బోరోసిల్ కంపెనీ, స్పోర్ట్ ఎడ్-టెక్ పార్ట్‌నర్‌గా ఎస్.ఎఫ్.ఎ. సంస్థ పనిచేస్తున్నాయి.

క్రీడాకారులకు నగదు అవార్డులు, జాతీయ సంక్షేమం మరియు పెన్షన్ యొక్క సవరించిన పథకాలను ప్రారంభించిన కేంద్రమంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, జులై 9: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ నేడు దిల్లీలో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులకు నగదు పురస్కారాలు, జాతీయ సంక్షేమం పెన్షన్, వెబ్ పోర్టల్ (టఎబిఎజీబ-బజూనీతీబిబ.ణనీల.తిని) ప్రారంభించారు. అదేవిధంగా జాతీయ క్రీడా అభివృద్ధి నిధి కోసం పోర్టల్ (నిబటట.ఎజీబ.ణనీల.తిని) ను ప్రారంభించారు.

యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ క్రీడా పోటీలలో పతకాలు సాధించిన వారికి, వారి కోచ్‌లకు నగదు అవార్డు పథకానికి వలు ముఖ్యమైన సవరణలను తీసుకువచ్చిందని కేంద్రమంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ తెలిపారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జాతీయ క్రీడాకారుల సంక్షేమం (ఖఱఱజఔచిఱఱా) ఈ పథకాలను మరింత వినియోగదారు-స్నేహపూర్వకంగా, సులభంగా సమాచారం పొందేందుకు వీలుగా పారదర్శకంగా మార్చాలనే లక్ష్యంతో క్రీడా విభాగం తీసుకొచ్చింది.

డిజిటల్ ఇండియా దిశగా పౌరులకు సాధికారత కల్పించడం కోసం ప్రభుత్వానికి, పౌరుల మధ్య అంతరాన్ని తగ్గించడం కోసం తీసకున్న ఈ నిర్ణయాన్ని కేంద్రమంత్రి ప్రశంసించారు. ప్రభుత్వ వ్యవస్థ మరియు సౌకర్యాలు, సమస్యలు, వాటి పరిష్కారాలు కోసం ప్రధానమంత్రి దార్శనికత కనిష్ట ప్రభుత్వం - గరిష్ట పాలన ఆలోచనను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సవరించిన పథకాలు రికార్డు సమయంలో క్రీడాకారులకు ప్రయోజనం చేకూర్చేందుకు మరింత పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని అందజేస్తాయని మంత్రి తెలిపారు.

ప్రస్తుతం వ్యక్తిగత క్రీడాకారుడు ఎవరైనా, అతని/ఆమె అర్హత ప్రకారం మూడు పథకాలకు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు. "ఇంతకుముందు ప్రతిపాదనలు స్పోర్ట్స్ ఫెడరేషన్లు/స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా స్వీకరించబడ్డాయి. ఇది ప్రతిపాదనల సమర్పణకు ఎక్కువ సమయం తీసుకునేది. కొన్నిసార్లు ప్రతిపాదనను ఆమోదించడానికి 1-2 సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టేది. సకాలంలో సమర్పణ, నగదు అవార్డ్ యొక్క తదుపరి ఆమోదాన్ని నిర్ధారించడానికి, దరఖాస్తుదారు ఇప్పుడు నిర్దిష్ట పోటీ ముగిసిన చివరి తేదీ నుండి ఆరు నెలలలోపు నగదు అవార్డు పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించేందుకు మూడు పథకాలలో వెరిఫికేషన్ ప్రక్రియ సడలించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. కోచ్(లు) వారి నగదు పురస్కారాన్ని సకాలంలో పొందేలా చేయడానికి, పథకంలో అవసరమైన మార్పులు చేయబడ్డాయి. డెఫ్లింపిక్స్ క్రీడాకారులకు కూడా పెన్షన్ ప్రయోజనాలు విస్తరించబడ్డాయి. "ఈ పథకాలలో పై మార్పులను అమలు చేయడానికి, క్రీడల శాఖ పైన పేర్కొన్న పథకాల ప్రయోజనాలను పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు క్రీడాకారులను సులభతరం చేయడానికి టఎబిఎజీబ-బజూనీతీబిబ.ణనీల.తిని వెబ్ పోర్టల్‌ను క్రీడా విభాగం అభివృద్ధి చేసింది" అని మంత్రి తెలిపారు.

ఈ ఆన్‌లైన్ పోర్టల్ క్రీడాకారులు తమ నమోదు చేయబడ్డ మొబైల్ నంబర్‌కు పంపిన వన్ టైమ్ పాస్‌వర్డ్ (ఓటిపి) ద్వారా దరఖాస్తులను రియల్ టైంలో ట్రాకింగ్ చేయడానికి మరియు ధృవీకరణను సులభతరం చేస్తుందని శ్రీ అనురాగ్ ఠాకూర్ చెప్పారు. దరఖాస్తుదారులు మంత్రిత్వ శాఖకు భౌతికంగా దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదు. పోర్టల్ ఆఖ-ఓఎంతో అనుసంధానించబడింది. ఇది భారత ప్రభుత్వ ఆఖ మిషన్ యొక్క లక్ష్యాలను నెరవేర్చడానికి క్రీడాకారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఈ పోర్టల్ డిపార్ట్‌మెంట్‌కు అన్ని దరఖాస్తులను సకాలంలో త్వరితగతిన పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా వివిధ రకాల అవసరమైన నివేదికలు మరియు క్రీడాకారుల డేటా నిర్వహణకు కూడా ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఆన్‌లైన్ పోర్టల్ క్రీడాకారుల అవసరాలకు మరియు ప్రబలంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేయబడుతుంది.

'నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్' (ఎన్ఎస్‌డిఎఫ్) కోసం క్రీడా శాఖ ప్రత్యేక ఇంటరాక్టివ్ వెబ్‌సైట్ నిబటట.ఎజీబ.ణనీల.తిని ని కూడా అభివృద్ధి చేసిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ఫండ్ దేశంలో క్రీడల ప్రచారం మరియు అభివృద్ధి కోసం కేంద్ర ఉ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రరంగ సంస్థలు, ప్రైవేట్ కంపెనీలు మరియు వ్యక్తులు మొదలైన వాటి నుండి సీఎస్ఆర్ సహకారంపై ఆధారపడి ఉంటుంది. వ్యక్తిగత, సంస్థలు, కార్పొరేట్ సంస్థలు ఇప్పుడు పోర్టల్ ద్వారా క్రీడాకారులు, క్రీడా సౌకర్యాలు మరియు క్రీడా కార్యక్రమాలకు నేరుగా సహకారం అందించవచ్చని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఎన్ఎస్‌డిఎఫ్ కార్పస్ టార్గెట్ ఒలింపిక్ పోడియం (ఖాఖ) పథకం, ప్రముఖ క్రీడాకారులు మరియు క్రీడా సంస్థలచే మౌలిక సదుపాయాల అభివృద్ధి మొదలైన వాటి కోసం ఉపయోగించబడుతుంది. "ఈ అంకితమైన వెబ్‌సైట్ క్రీడాకారులకే కాకుండా ఆఖీ కంట్రిబ్యూటర్లకు కూడా సులభమైన మరియు పారదర్శక ప్రాప్యతను అందిస్తుంది. దేశంలో క్రీడల అభివృద్ధికి ఎన్ఎన్‌డిఎఫ్‌ను గొప్ప విజయాన్ని సాధించడంలో ఈ వెబ్‌సైట్ సహాయం చేస్తుంది" అని మంత్రి తెలిపారు.

'పెరుగుతున్న ఉక్కు వినియోగం: భవిష్యత్తులో ఉక్కు అవసరాలు' అనే అంశంపై విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో సెమినార్ నిర్వహించిన ఆర్ఐఎన్ఎల్

న్యూఢిల్లీ, జులై 9: 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకల్లో భాగంగా ఉక్కు మంత్రిత్వ శాఖ 2022 జూలై 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్) రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్) అనేక కార్యక్రమాలను నిర్వహించింది.

ఐకానిక్ వారోత్సవాల్లో భాగంగా విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో ఆర్ఐఎన్ఎల్ సహకారంతో ఐఎన్ఎస్‌డిఎజి బుధవారం 'పెరుగుతున్న ఉక్కు వినియోగం: భవిష్యత్తులో ఉక్కు అవసరాలు' అనే అంశంపై ఒక సెమినార్ నిర్వహించింది.

ఆర్ఐఎన్ఎల్ కు చెందిన 80 మంది ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్న సెమినార్ ప్రత్యక్ష ప్రసారం సంస్థ హెచ్ ఆర్ డీ కేంద్రంలో జరిగింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆర్ఐఎన్ఎల్ మార్కెటింగ్ కార్యాలయాలకు చెందిన 60 మంది ఎగ్జిక్యూటివ్‌లు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు. ఐఎన్ఎస్‌డిఎజి కార్యకలాపాలను సంస్థ సీనియర్ అధికారి శ్రీ అరిజిత్ గుహ పీపీటీ ప్రదర్శన ద్వారా వివరించారు. సెమి అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కు వినియోగాన్ని ఎక్కువ చేసేందుకు ఐఎన్ఎస్‌డిఎజి చేపడుతున్న చర్యలను వివరించారు. వివిధ అంశాలపై సెమినార్ లో పాల్గొన్న వారు అడిగిన ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్లు సమాధానాలు ఇచ్చారు.

దేశంలో ఉక్కు ఉత్పత్తి, వినియోగం, దేశంలో ఉక్కు వినియోగం తక్కువగా ఉండటం వెనుక ఉన్న కారణాలు, ఉక్కు వినియోగాన్ని ఎక్కువ చేసేందుకు అమలు జరగుతున్న చర్యలు, ఐఎన్ఎస్‌డిఎజి అమలు చేస్తున్న చర్యలను సెమినార్ లో ప్రధానంగా చర్చించారు.

వివిధ రంగాల్లో జరుగుతున్న ఉక్కు వినియోగం వివరాలను అధికారులు వివరించారు. దేశంలో ఉక్కు వినియోగం తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించారు. ఉక్కు వినియోగాన్ని ఎక్కువ చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. సెమినార్ లో ఐఎన్ఎస్‌డిఎజి కార్యకలాపాలు , సంస్థ అందిస్తున్న సాంకేతిక సేవలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కు వినియోగాన్ని ఎక్కువ చేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో స్టీల్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌లను ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం , నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా చూసేందుకు ఖచ్చితంగా లాభాలను పొందేందుకు సరైన ప్రాజెక్ట్‌ల గుర్తించడం క్షేత్ర స్థాయిలో ఉక్కు వినియోగాన్ని ఎక్కువ చేయడం వంటి కార్యక్రమాలను అధికారులు వివరించారు. దీనికోసం హై టెన్సిల్/హై పెర్ఫార్మెన్స్ స్టీల్ వంటి ప్రత్యేక స్టీల్‌ల వినియోగాన్ని ప్రచారం చేయడానికి ప్రత్యేక ప్రాజెక్ట్‌లను చేపట్టడం, వర్క్‌షాప్‌లు, సెమినార్లు నిర్వహించడం ద్వారా పరిశ్రమ-విద్యాపరమైన సమన్వయం సాధించేందుకు చర్యలు అమలు జరుగుతున్నాయి.

పోటెత్తుతున్న వరద.. నీట మునిగిన కందకుర్తి శివాలయం

రెంజల్ , 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ నిజామాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. గోదావరి నదిలో సైతం వరద భారీగా పోటెత్తుతున్నది. భారీ వరదలతో రెంజల్ మండలం కందకుర్తి వద్ద పురాతన శివాలయం దాదాపు నీటమునిగింది. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలంగాణలో మొదట ప్రవేశించేది రెంజల్ మండలం కందకుర్తి వద్దే.

ఇక్కడ గోదావరితోపాటు హరిద్రా, మంజీర నదులు కలిసేది కూడా ఇక్కడే. ఈ త్రివేణి సంగమ పుణ్యక్షేత్రం వద్ద ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి చేరుతుండగా ఆలయం నీటమునిగింది. పర్వదినాల్లో భక్తులు చుట్టూ పక్కల వారే కాకుండా తెలంగాణ రాష్ట్రం నలుమూలలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు.

జర్నలిస్ట్ గాంధీ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం..

ఖమ్మం, జులై 9: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం స

దళితుల పక్షపాతి 'సీఎం కేసీఆర్'

హైదరాబాద్, జులై 9: అన్ని విధాలా వెనుకబడ్డ దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. అనతి కాలంలోనే దళితుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్న కేసీఆర్‌ను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. బోరబండ డివిజన్‌లో 'దళితబంధు' పథకం ద్వారా మంజూరైన కారును లబ్ధిదారుడైన శ్రావణ్‌కు శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. అదే డివిజన్‌కు చెందిన మరో లబ్ధిదారుడు భరత్‌కు మంజూరైన టెంట్‌హౌజ్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ.. సర్కారు సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణలోని లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. బోరబండ డివిజన్‌లో దళితబంధుకు దరఖాస్తు చేసుకున్న వాళ్లలో అర్హులందరికీ దశలవారీగా యూనిట్లు మంజూరు అవుతున్నాయని భరోసా ఇచ్చారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బోరబండ రూపురేఖలు పూర్తిగా మారాయనటానికి గత 7 ఏండ్లలో జరిగిన అభివృద్ధే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, ఇన్‌చార్జి సయ్యద్‌సిరాజ్, కోఆప్షన్‌మెంబర్ విజయసింహ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర్మ, నేతలు లక్ష్మణ్‌గౌడ్, ఏడీ మధు, సరళ, డేవిడ్, ఆనంద్, రవి పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నాకౌట్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వెంగళరావునగర్ డివిజన్ క్రికెట్ పోటీలను గోపీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్ నుంచి రెండు జట్ల చొప్పున నియోజకవర్గ స్థాయి పోటీలో ఉంటాయని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి విజేత జట్టుకు రూ.10 వేలు చొప్పున బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి పోటీలో విజేత జట్టుకు రూ.2 లక్షల బహుమతి ఉంటుందన్నారు . కార్యక్రమంలో కార్పొరేటర్ దేదీప్యరావు, డివిజన్ అధ్యక్షుడు కోనేరు అజయ్, నేతలు వేణు, వేణుగోపాల్‌యాదవ్, విజయ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మాటిచ్చాం..నిలబెట్టుకుంటున్నాం

హైదరాబాద్, జులై 9: ఎలాంటి పరిస్థితులెదురైనా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయబోనని ప్రజలకిచ్చిన మాటను నిజం చేసేలా అభివృద్ధిలో ముందుకు సాగుతున్నట్లు విప్ అరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని, ప్రజా సౌకర్యమే తమకు అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్‌లో రూ. 88 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి విప్ గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ.. బడ్జెట్ లోటు.. కరోనా వంటి పరిస్థితులు ఎదురైనా ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నదన్నారు. అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు సహా అన్ని మౌలిక వసతులను పూర్తి స్థాయిలో కల్పిస్తామన్నారు. కాలనీల అవసరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి నుంచి తెలుసుకుంటూ తగు నిధులు మంజూరుతో పనులతో సమర్థంగా ముందుకు సాగుతున్నామన్నారు.

అభివృద్ధి నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ పేర్కొన్నారు. ఆదర్శ నియోజకవర్గమే తన లక్ష్యమని, అందుకోసం పారదర్శకంగా చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దామోదర్‌రెడ్డి, రాజేందర్, వెంకటేశ్, సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్, షరీఫ్, కలీం, రఘునాథ్‌రావు, డాక్టర్ సుబ్బారావు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ఉత్తమ బోధన..

ఇటీవల విడుదలైన పది ఇంటర్ ఫలితాలలో శేరిలింగంపల్లి మండల మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన తరుణంలో విప్ గాంధీని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను విప్ గాంధీ అభినందించారు. అనంతరం విప్ మాట్లాడుతూ.. మైనార్టీ గురుకుల పాఠశాలలు అనతికాలంలో ఎంతో ఖ్యాతిని గుర్తింపును గడించాయన్నారు. అత్యుత్తమ బోధన, నాణ్యమైన విద్యతో ఈ పాఠశాలలు ప్రతిభను కనబరుస్తుండటం అభినందనీయమన్నారు. ముస్కుందూ విద్యార్థులు చదువులో రాణించి ఉత్తమ భవిష్యత్‌ను అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ చందర్‌రెడ్డి, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులను పూర్తి చేసే బాధ్యత మాదే..

సిమెంటు ధరల పెంపు, వర్షాకాలం నేపథ్యంలో సీసీ రోడ్డు పనుల పూర్తిలో కొంత మేర ఆలస్యం జరిగిందని సీజన్ ముగుస్తూనే పనులన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తమదేనని విప్ అరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. తొలి మూడు నెలల పాటు యూజీడీ, తాగునీటి పైప్‌లైన్ తవ్వకాల వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి గాని స్థానిక కార్పొరేటర్లు, అధికారుల దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. ఈమేరకు శుక్రవారం విప్ కార్యాలయం ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ప్రజల సౌకర్యం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న తమపై, తమ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాన్ని కొందరు చేస్తున్నారని గాంధీ తెలిపారు. వాటిని ఏమాత్రం పరిగణలోని తీసుకోవాల్సిన అవసరం లేదని అనుక్షణం తాము ప్రజల వెంటే ఉండి సేవలను అందిస్తామని పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

నల్లగొండ, జులై 9: అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. శనివారం నిందితులను పోలీసులు అరెస్టు చేసి, మీడియా ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ రెమా రాజేశ్వరి గంజాయి ముఠా అరెస్టుకు సంబంధించి వివరాలను మీడియాకు వివరించారు. డీజీపీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్పీ వివరాల ప్రకారం.. టాస్క్ ఫోర్స్ బృందం, నకిరేకల్ పోలీసులు కేతపల్లి పీఎస్ పరిధిలోని ఎన్‌హెచ్ 65లోని కొర్లపాడ్ టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నారు.

విజయవాడ నుంచి హైదరాబాద్‌గా వెళ్తున్న మహారాష్ట్రకు చెందిన ఓ కారును ఆపి.. తనిఖీలు చేయగా.. అందులో గంజాయిని గుర్తించారు. సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముభిన్ షేక్‌కు ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న చందన్‌కుమార్ హరిజన్, పఠాన్ షేక్ అనే వ్యక్తులు పరిచయమయ్యారు. వీరంతా ఏపీలోని విశాఖపట్నంలో తెలిసిన వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసుకొని వెళ్తుండగా.. కొర్లపాడ్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు పట్టుకున్నారు.

పోలీసులను గమనించి చందన్‌కుమార్, పఠాన్ షేక్ కారు దిగి పారిపోయగా.. ముబీన్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారులో 25 గంజాయి పాకెట్లలో 200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ మొగిలయ్య, నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి, శాలిగౌరారం సీఐ రాఘవరావు, ఎస్ఐ అనిల్‌రెడ్డితో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మాదకద్రవ్యాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రెమా రాజేశ్వరి హెచ్చరించారు.

వర్షాకాలం నేపథ్యంలో దోమల నియంత్రణ మరియు నిర్మూలనకు జన్ అభియాన్‌ను ప్రారంభించడంలో 'లాగ్ భాగీదారి' కీలకం

న్యూఢిల్లీ, జులై 9: ఇళ్లు, ఆవరణలు మరియు పరిసరాలు దోమలు లేకుండా ఉండేలా పౌరులు మరియు సంఘాలను ఉత్సాహపరిచేందుకు మరియు వ్యాధుల నివారణలో వారిని నిమగ్నం చేసేందుకు లాగ్ భాగీదారీ (ప్రజల భాగస్వామ్యం)తో జన్ అభియాన్‌లను ప్రారంభించాలని డాక్టర్ మన్సుఖ్ మాండవియా రాష్ట్రాలను ఉద్బోధించారు. వెక్టార్ నియంత్రణ మరియు నిర్మూలన కోసం జన్ అభియాన్‌ను ప్రారంభించడంలో "లాగ్ భాగీదారి" కీలకమైనది.

మన పరిసరాల్లో వెక్టర్ బ్రీడింగ్ లేదని నిర్ధారించుకోవడానికి మన ఇళ్లు మరియు సంఘాలతో ప్రారంభిద్దామన్నాకు. 13 అధిక భారం ఉన్న రాష్ట్రాలతో (ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మహారాష్ట్ర, పంజాబ్ రాజస్థాన్ త్రిపుర, ఢిల్లీ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా, తమిళనాడు) వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణ మరియు నియంత్రణ కోసం సంసిద్ధతను సమీక్షించిన సందర్భంగా కేంద్ర ఆరోగ్య మంత్రి చెప్పారు.) ఈరోజు వీడియో కాన్ఫరెన్స్‌లో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి శ్రీ మనీష్ సిసోడియా, బీహార్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మంగళ్ పాండే, తమిళనాడు ఆరోగ్య మంత్రి తిరు మ. సుబ్రమణియన్ మరియు జార్ఖండ్‌కు చెందిన ఆరోగ్య మంత్రి శ్రీ బన్నా గుప్తా వర్చువల్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

దోమల నియంత్రణ మరియు నిర్మూలన సమస్య క్రాస్ కటింగ్ అని మరియు అనేక ఇతర విభాగాలతో సన్నిహిత సహకారం అవసరమని హైలైట్ చేస్తూ, డాక్టర్ మాండవ్య రాష్ట్రాల మధ్య పరస్పర సమన్వయం మరియు గిరిజన సంక్షేమం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి (పిఎంఏవై-జీ కింద పక్కా గృహాల నిర్మాణం కోసం), నీరు మరియు పారిశుధ్యం, పశుపోషణ వంటి ఇతర సంబంధిత విభాగాలతో కలిసి పనిచేయాలని ఉద్బోధించారు. కేసుల నోటిఫికేషన్, కేసు నిర్వహణ, ఆయుష్మాన్ భారత్- ఆరోగ్యం డ వెల్నెస్ కేంద్రాలను భాగస్వామ్యం చేయాలని రాష్ట్రాలకు సూచించారు. డ్రై డే, వ్యక్తిగత రక్షణ చర్యల వినియోగం మొదలైన వాటి కోసం ఐఈసీ/సోషల్ మొబిలైజేషన్ క్యాంపెయిన్ ద్వారా సమాజ భాగస్వామ్యాన్ని నిర్ధారించడం, క్రిమిసంహారకాలు, ఫాగింగ్ మెషిన్‌లు మొదలైన వాటితో పాటు మందులు/రోగనిర్ధారణలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడ్డం సమర్థవంతమైన పంపిణీని నిర్ధారించాలని కూడా వారిని కోరారు. రాష్ట్రాలు కూడా అవసరం ఏదైనా వ్యాప్తిని సమర్థవంతంగా పరిష్కరించడానికి ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల (ఆర్ఆర్‌టీలు) ఏర్పాటుపై శ్రద్ధ వహించాలని చెప్పారు.

ఎన్‌జిఓలు, సిఎస్ఓ, సపోర్ట్ ఏజెన్సీల భాగస్వామ్యంతో సమయానుకూల ఫలితాలతో సూక్ష్మ ప్రణాళికల ద్వారా పనిచేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు. "అవగాహన పెంపుదల, కమ్యూనిటీ చైతన్యం మరియు కిట్లు, మందులు మరియు ఇతర సేవల పంపిణీ కోసం ఇంటింటికీ ప్రచారం కోసం ఆశాలు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలను నిమగ్నం చేద్దాం'' అని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా వెక్టర్ బర్న్ డిసీజెస్ (విబిడిలు) భారాన్ని సమర్థవంతంగా తగ్గించడం మరియు నిర్మూలించడంలో రాష్ట్రాలు మరియు కేంద్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రయత్నాలు కీలకమని ఆయన నొక్కి చెప్పారు. "గ్రామం, బ్లాక్, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో చక్కగా రూపొందించబడిన సూక్ష్మ-స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సమర్థవంతమైన సమీక్షతో లక్ష్యాలను చేరుకోవడంలో చాలా దూరం వెళ్తాయి" అని ఆయన పేర్కొన్నారు.

వివిధ జిల్లాల్లో భారాన్ని తగ్గించడంలో మరియు నిర్మూలించడంలో ప్రత్యేక పనితీరు కనబరిచిన వివిధ రాష్ట్రాలు ఆరోగ్య మంత్రిచే ప్రశంసించబడ్డాయి. రాష్ట్రాలను వారి ఉత్తమ అభ్యాసాలను మరియు ఇతరులను అనుకరించడానికి ప్రత్యేక ప్రచారాలను పంచుకోవాలని ఆయన అహ్వానించారు. కమ్యూనిటీ సమీకరణ మరియు భాగస్వామ్యం, సామూహిక అవగాహన, సకాలంలో నిఘా మరియు చికిత్స కోసం చేపట్టిన ప్రత్యేక ప్రచారాలు మరియు కార్యక్రమాల ఉదాహరణలను రాష్ట్రాలు పంచుకున్నాయి.

మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జెఇ, లింఫాటిక్ ఫైలేరియాసిస్ మరియు కాలా-అజార్ వంటి వివిధ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులపై రాష్ట్రాల వారీగా భారం గురించి రాష్ట్రాలకు తెలియజేయబడింది. వివిధ రాష్ట్రాలలో అధిక స్థాయి ప్రాబల్యం ఉన్న నెలవారీ కాలానుగుణత కూడా ప్రదర్శించబడింది. 2030 నాటికి మలేరియాను, 2030 నాటికి శోషరస ఫైలేరియాసిస్ మరియు 2023 నాటికి కాలా-అజార్‌ను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వం మార్గదర్శకాలు, సలహాలు, ఎపిడెమియోలాజికల్ నివేదికల ద్వారా వ్యాప్తి సంసిద్ధత, బడ్జెట్ ద్వారా ఆర్థిక సహాయం ద్వారా సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది. వీటితో పాటు ఎన్‌హెచ్ఎం కింద, పర్యవేక్షణ , ఐఈసీ ప్రచారాల ద్వారా అవగాహన, 10 రాష్ట్రాలకు ఎయిడ్స్, క్షయ మరియు మలేరియా (జీఎఫ్‌టీఏఎం)తో పోరాడటానికి గ్లోబల్ ఫండ్ ద్వారా అదనపు మద్దతు అందించబడుతుంది.

విబిడీలు కాలానుగుణంగా ఉంటాయి మరియు సాధారణంగా వర్షాకాలం మరియు రుతుపవనాల అనంతర కాలంలో వ్యాపించే శోషరస ఫైలేరియాసిస్ మినహా మిగిలినవన్నీ వ్యాప్తి చెందుతాయి. నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ (ఎన్‌సీవిబిడీసీ) ఆరు విబిడీల (మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, జపనీస్ ఎన్సెఫాలిటిస్, శోషరస ఫైలేరియాసిస్, కాలా-అజార్) నివారణ , నియంత్రణ కోసం రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు విధానాలు/మార్గదర్శకాలను రూపొందిస్తుంది మరియు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని (జాతీయ ఆరోగ్య మిషన్ నిబంధనల ప్రకారం) అందిస్తుంది.

శ్రీమతి రోలీ సింగ్, ఏఎస్‌డ ఎండీ, డాక్టర్ హర్మీత్ సింగ్,జేఎన్ (ఎంఓహెచ్ఎఫ్‌డబ్ల్యూ), డా. అతుల్ గోయెల్, డైరెక్టర్ జనరల్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) మరియు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖలోని ఇతర సీనియర్ అధికారులు, మిషన్ డైరెక్టర్లు మరియు రాష్ట్రాలు/యుటిల నుండి ఇతర సీనియర్ అధికారులు వర్చువల్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కింద ఒడిశాకు చెందిన 50 మంది విద్యార్థులు మహారాష్ట్ర సందర్శన

న్యూఢిల్లీ, జులై 9: ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కింద ఒడిశాకు చెందిన 50 మంది విద్యార్థులు ఇటీవల మహారాష్ట్రలో ఐదు రోజుల పర్యటనను పూర్తి చేసుకున్నారు. ఎక్స్ ఛేంజ్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థులు జూన్ 29న ముంబైకి చేరుకున్నారు. ఎఐసిటిఇ , విద్యా మంత్రిత్వ శాఖ ఈ మార్పిడి కార్యక్రమాన్ని సులభతరం చేశాయి.

ఒడిశాకు చెందిన 50 మంది విద్యార్థుల బ్యాచ్ కు ముంబైలోని ఠాకూర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆతిథ్యం ఇచ్చింది. మహారాష్ట్ర భాష, సంస్కృతి, సంప్రదాయాలు, సంగీతం, ఆహారం మొదలైన వాటి గురించి తెలుసుకోవడానికి వారికి అవకాశం కల్పించింది.

ఒడిశాకు విద్యార్థుల బృందానికి సాదరంగా స్వాగతం పలికి, పూరన్ పోలి, కొత్తిమీర్, వాడి, మిసల్ పావ్ మరియు కండే పోహాతో సహా ప్రసిద్ధ మహారాష్ట్ర వంటకాలతో విందు చేశారు. ఇది కాకుండా, లైవ్ కేక్ తయారీ వర్క్ షాప్ ను ఠాకూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్ కు చెందిన పేస్ట్రీ చెఫ్ లు ప్రదర్శించారు, ఇది విద్యార్థుల్లో చాలా ఆసక్తిని రేకెత్తించింది.

ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు చారిత్రక ,సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వివిధ ప్రదేశాలను సందర్శించారు. ప్రఖ్యాత గేట్ వే ఆఫ్ ఇండియా, ఛత్రపతి శివాజీ మహారాజ్ వాస్తు సంగ్రహాలయ, నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్ ను వారు సందర్శించారు. గతంలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియంగా పేరొందిన వాస్తు సంగ్రహాలయలో మొఘల్ సామ్రాజ్య శకం, సింధు లోయ నాగరికత, ఇతర ఖండాలతో ముంబై వాణిజ్య సంబంధాలకు సంబంధించిన అనేక అవశేషాలు, కళాఖండాలు ఉన్నాయి.

రాష్ట్రంలోని వృక్షజాలం , జంతుజాలాన్ని గురించి తెలుసుకోవడానికి విద్యార్థులు సంజయ్ గాంధీ జాతీయ ఉద్యానవనాన్ని సందర్శించారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఉష్ణమండల అడవిగా ప్రత్యేకతను కలిగి ఉంది, ఇది చుట్టూ పూర్తిగా పట్టణ విస్తృతిని కలిగి ఉంది. ఈ ఉద్యానవనంలో, విద్యార్థులు కన్హేరి గుహలను సందర్శించే అవకాశాన్ని కూడా పొందారు, ఇది సుమారు 100 గుహలను కలిగి ఉంది, ఇది ప్రత్యేకమైన బౌద్ధ శిల్ప శైలిని, వాస్తు సంపదను ప్రదర్శిస్తుంది.

భారతదేశపు వినోద రాజధాని , బాలీవుడ్ కు కేంద్ర బిందువైన ముంబై మహాలక్ష్మిలోని నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియన్ సినిమాని విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులు వర్లీలోని నెహ్రూ సైన్స్ సెంటర్ , గిర్గావ్ వ్యూయింగ్ డెక్ ను కూడా సందర్శించారు. అంతకుముందు, ఠాకూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏవియేషన్ టెక్నాలజీని సందర్శించి ఏఆర్ వీఆర్ టెక్నాలజీని, ఠాకూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ ను విద్యార్థులు సందర్శించారు.

చివరి రోజు ఒడిశాకు చెందిన విద్యార్థులు టీసీఈటీ వాలంటీర్లతో కలిసి బోరివలిలోని గ్లోబల్ విపస్సనా పగోడాను సందర్శించారు. తరువాత విద్యార్థుల ఒడిస్సీ ,భరతనాట్యం వంటి సాంస్కృతిక ప్రదర్శనలతో ముగింపు కార్యక్రమం జరిగింది,

ఈ పర్యటన సమయంలో, రెండు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు. సంప్రదాయాలు, సంస్కృతి, జీవనశైలి, విద్య మొదలైన వాటిపై అభిప్రాయాలను పంచుకునే అవకాశం లభించింది. ఇండోర్ , అవుట్ డోర్ కార్యకలాపాలు, సరదా ఆటలు ,స్నేహపూర్వక మ్యాచ్ లలో కూడా భాగస్వాములయ్యారు.

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ కార్యక్ర మంలో పాల్గొన్న విద్యార్థులు తమ పర్యటన లో పూర్తి ఆసక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. జి.ఐ.ఇ.టి. యూనివర్శిటీ గునుపూర్ విద్యార్థి అనన్య రాయ్ మాట్లాడుతూ, ముంబై పాత , ఆధునిక నాగరికతల మచ్చలేని సమ్మేళనం అని గ్రహించాము, నగరం ప్రతి సెకనుకు అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తుంది, అయినా వారు ఇప్పటికీ వారి అమూల్యమైన చరిత్రను అందంగా కాపాడుకోగలుగుతున్నారు. ఈ ఐదు రోజుల కార్యక్రమం పూర్తి విజయవంతమైందని నేను చెబుతాను"" అన్నారు. మరో విద్యార్థి అతుతోష్ బిస్వాల్ మాట్లాడుతూ, " ఈ ఐదు రోజుల పర్యటన లో చరిత్ర, సంప్రదాయం, వేష ధారణ, ఆహారం, వారసత్వం, సంస్కృతి, భాష మొదలైన వాటి గురించి మాకు అవగాహన కలిగింది" అని చెప్పారు. మహారాష్ట్ర గురించి తెలుసుకోవడం నాకు అత్యంత ముఖ్యమైన అనుభూతిని ఇచ్చింది. ఇక్కడ కొత్త స్నేహితులను సంపాదించుకోవడం మరింత గొప్ప విషయమని అని ఆయన అన్నారు.

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతాలను రెండు రెండు గా జోడించి ప్రజల మధ్య అనుసంధానాన్ని పరస్పర అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. భాషా అభ్యసన, సంస్కృతి, సంప్రదాయాలు ,సంగీతం, పర్యాటకం ,వంటకాలు, క్రీడలు మొదలైన రంగాలలో సుస్థిర ,నిర్మాణాత్మక సాంస్కృతిక అనుసంధానాన్ని ప్రోత్సహించడానికి, ఉత్తమ విధానాలను పంచుకోవడానికి జోడీ రాష్ట్రాలు కార్యకలాపాలను నిర్వహిస్తాయి.

క్రీడలకు ప్రాముఖ్యత పెంచాలి : టీజీ భరత్

అమరావతి, జులై 9: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాముఖ్యత పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రగ్బీ సంఘం అధ్యక్షులు టీజీ భరత్ అన్నారు. శనివారం స్థానిక అవుట్డోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీఇన్స్ట్రక్టర్స్ ట్రైనింగ్ కోర్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా క్రీడా సంస్థ సీఈవో పి.వి.రమణ రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి బొల్లవరం రామాంజనేయులు, సౌత్ ఇండియా రగ్బీ డెవలప్మెంట్ మేనేజర్ నోయల్ డెవలప్మెంట్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదే చెందిన 52 మంది ఔత్సాహిక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీజీ భరత్ మాట్లాడుతూ విదేశాల వలే భారతదేశంలోనూ క్రీడలకు ప్రాముఖ్యత పెంచాలని అందుకు తగ్గట్టుగా నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో క్రీడా సంస్థ సీఈవో వివి రమణ మాట్లాడుతూ రగ్బీ క్రీడల అభివృద్ధికి జిల్లా క్రీడా సంస్థ తరపున అన్ని రకాలుగా విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దాలని.. వారికి సహాయ సహకారాలు అందిస్తామని కావలసిన సదుపాయాలను జిల్లా క్రీడా తెలిపారు. పాఠశాల స్థాయి నుండే కోచ్ సంస్థ తరపున అందజేస్తామని ఆయన వివరించారు. అనంతరం టీజీ భరత్ రగ్బీఇన్ స్పెక్టర్లను కరచాలనం చేసుకుని పరిచయం చేసుకున్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేసిన టీజీ భరత్

కర్నూలు, జులై 9: భారత్ వికాస్ పరిషత్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని టీజీవీ సంస్థల జూనియర్ చైర్మన్ టీజీ భరత్ అన్నారు.

శనివారం నగరంలోని బుధవార పేట కేశవ మెమోరియల్ స్కూల్ లో దివ్యాంగులకు ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన 110 మందికి టీజీ భరత్ చేతుల మీదుగా కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు.టీజీ భరత్ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ తుంగభద్ర శాఖ ఆధ్వర్యంలో ఇంత గొప్ప కార్యక్రమం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సంస్థ సబ్యులకు చెప్పారు.

తమ టీజీవీ సంస్థల తరుపున ఎలాంటి సహాయం కావాలన్నా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రాంత అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, ప్రాజెక్ట్ కన్వీనర్ బాలకృష్ణ, బ్రాంచ్ ప్రెసిడెంట్ దత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, సెక్రటరీ అమరనాథ్, జాయింట్ సెక్రటరీ సతీష్, కోశాధికారి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిబస్తీలో రోడ్డు నిర్మాణం చేపట్టాం

హైదరాబాద్, జులై 9: ముషీరాబాద్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణాలు చేపట్టిన ఘనత తమదేనని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గుంతల రోడ్లకు తావులేకుండా ప్రతి బస్తీలో రోడ్డు నిర్మాణం చేపట్టామని అన్నారు. శుక్రవారం ఆయన అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ జెడ్‌బీ గార్డెన్, కూరగాయల మార్కెట్ లైన్‌లలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముషీరాబాద్ నియోజకవర్గం చరిత్రలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా కోట్లాది రూపాయల వ్యయం తో రోడ్డు నిర్మాణాలు చేపట్టిన ఘనత తనదేనని అన్నారు. జీహెచ్ఎంసీ డీఈ సన్నీ, ఏఈ విశ్వేశ్, టీఆర్ఎస్ నేత ముఠా జయసింహ, అడిక్‌మెట్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ

వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నుంచి కేసీఆర్ పై పోటీ చేస్తా: ఈటల

హైదరాబాద్, జులై 9: వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని, కేసీఆర్ ను ఢీకొంటానని బిజిపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక ప్రకటన చేశారు. గజ్వేల్ నుంచి పోటీ చేస్తాననే విషయాన్ని పార్టీ అధిష్ఠానానికి ముందే చెప్పానని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటికే గ్రౌండ్ వర్క్ చేస్తున్నానని అన్నారు. కేసీఆర్ ను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. పశ్చిమబెంగాల్ సీన్ తెలంగాణలో రిపీట్ అవుతుందని అన్నారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని బీజేపీ నేత సువేందు అధికారి ఓడించారని? పశ్చిమబెంగాల్ మాదిరే ఇక్కడ కూడా ముఖ్యమంత్రిని ఓడించాలని చెప్పారు.

బీజేపీతో కలిసి వెళ్లాలని ఉద్ధవ్‌ను అభ్యర్థించాం: ఏక్‌నాథ్ షిండే

న్యూఢిల్లీ, జులై 9: సహజ మిత్రపక్షమైన బీజేపీతో కలిసి వెళ్లాలని ఉద్ధవ్ ఠాక్రేను మూడు, నాలుగు సార్లు అభ్యర్థించినట్లు శివసేన తిరుగుబాటు నేత, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తెలిపారు. మహా వికాస్ అఘాడీ (కూటమి)పై అసంతృప్తికి గురైన పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటుకు ముందు ఉద్ధవ్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని అన్నారు. బీజేపీ మద్దతులో సీఎం అయిన షిండే, రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లారు. మంత్రి వర్గ విస్తరణపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి బీజేపీ కేంద్ర నేతలను కలిశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. ప్రధాని మోదీతో కూడా వీరిద్దరు సమావేశం కానున్నారు.

కాగా, ఢిల్లీ పర్యటన సందర్భంగా మీడియాతో షిండే మాట్లాడారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలే నిజమైన శివసేన అని పునరుద్ఘాటించారు. తమ సంఖ్య పెద్దదని, అసెంబ్లీ స్పీకర్ కూడా గుర్తించారని అన్నారు. 'నా వెంట 50 మంది ఎమ్మెల్యేలు ఉంటే, బీజేపీకి 115 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీ నుంచే సీఎం అవుతారని ప్రజలంతా అనుకున్నారు. చిన్న వ్యక్తి అయిన తనను బీజేపీ సీఎంను చేసింది. అధికారం కోసమే బీజేపీ ఇదంతా చేసిందని ఇప్పుడు ఎవరైనా అనుకుంటారా? ' అని షిండే ప్రశ్నించారు. బాల్ ఠాక్రే హిందుత్వాన్ని ఉద్ధవ్ నిర్లక్ష్యం చేస్తే, బీజేపీ దానికి మద్దతిచ్చిందని ఆయన అన్నారు.

వంటనూనెలపై రూ.15 తగ్గింపు..

న్యూఢిల్లీ, జులై 9: అంతర్జాతీయంగా ధరలు భారీగా తగ్గినందున వెంటనే కంపెనీలు వంటనూ నెలపై లీటర్‌కు 15 రూపాయలు తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశంతో మదర్ డైయిరీ సోయాబీన్, రైస్ బాన్ ఆయిల్‌పై లీటర్‌కు 14 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో త్వరలోనే తగ్గిస్తామని తెలిపింది. ఈ కంపెనీ ధారా బ్రాండ్ పేరుతో వంటనూనెలను మార్కెట్ చేస్తోంది. దేశీయ అవసరాల్లో 60 శాతం వంట నూనెలను మన దేశం దిగుమతి చేసుకుంటోంది. కొన్ని కంపెనీలు ఇంకా ధరలు తగ్గించలేదని, ఇవి వెంటనే ధరలు తగ్గించాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ నెల 6న తయారీదారులతో జరిగిన సమావేశంలో ఈ మేరకు కోరామని, ఇటీవలే లీటర్‌కు 10 రూపాయలు తగ్గించాలని సప్లయ్ దారులకు, తయారీదారులకు చెప్పామని తెలిపారు.

తాజాగా అంతర్జాతీయ ధరలు మరింత తగ్గినందున కనీసం లీటర్‌కు 15 రూపాయలు తగ్గించాలని ఆ ప్రకటనలో కోరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో వంటనూనెల ధరలు 300 నుంచి 450 డాలర్ల వరకు తగ్గాయని, ఈ ధరలు దేశీయ మార్కెట్లో తగ్గేందుకు మరికొంత సమయం పడుతుందని కంపెనీలు తెలిపాయి. మన దేశం ప్రధానంగా పామ్ ఆయిల్‌ను ఇండోనేషియా, మలేషియా, థాయిల్యాండ్ నుంచి దిగుమతి చేసుకుంటోంది. సోయాబీన్ ఆయిల్‌ను అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. సన్‌ఫ్లవర్ నూనెను ఉక్రెయిన్, రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.

సింగూరు ప్రాజెక్టు తగ్గిన వరద..



సంగారెడ్డి, జులై 9 (నేటినిజం ప్రతినిధి): సింగూరు ప్రాజెక్టులోకి గత వారం రోజులుగా కొనసాగిన వరద కాస్త తగ్గు ముఖం పట్టింది. జిల్లాలోని నారాయణఖేడ్, జహీరాబాద్ పరిసర ప్రాంతాలలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి ఇప్పటి వరకు ఒక టీఎంసీ నీరు వరద రూపంలో వచ్చి చేరింది.

ఇంకా ఎగువ ప్రాంతాలైన కర్ణాటక, సైగాంలలో మోస్తరు వర్షాలు కురిశాయని, ఆయా ప్రాంతాల్లో అధిక వర్షం కురిస్తే.. ప్రాజెక్టులోకి వరద తీవ్రత పెరిగే అవకాశం ఉంటుందని ప్రాజెక్టు ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు.

ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 19.400 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఇన్ ఫ్లో 699 క్యూసెక్కులు వస్తుండగా..అవుట్ ఫ్లో 1358 క్యూసెక్కులు వెళ్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

కుందుర్తి శతజయంతి
సందర్భంగా
ఫ్రీవర్స్ ఫ్రంట్ ప్రతిభా పురస్కారాలు

తేది ||16-07-22, శనివారం || సాయంత్రం 4గం.లకు
సమావేశం: జూమ్ అంతర్జాల వేదిక

> తొలి పలుకులు - శీలా సుభద్రాదేవి

> అధ్యక్షత, కవుల పరిచయం - శ్రీ సుధామ గారు

ప్రతిభా పురస్కార స్వీకర్తలు
1) శ్రీ అడిగోపుల వేంకటరత్నంగారు
2) శ్రీ దాట్ల దేవదానం రాజుగారు
3) శ్రీ రాధేయగారు
4) శ్రీ దేవరాజు మహారాజుగారు
5) శ్రీ సీతారాం గారు
6) అనిశెట్టి రజితగారు

> పురస్కార గ్రహీతల స్పందన

> వందన సమర్పణ - కుందుర్తి కవిత

- ఫ్రీవర్స్ ఫ్రంట్

సుపరిపాలన రంగాలలో భారతదేశ డిజిటల్ ఉత్పత్తులు, సేవల ప్రదర్శన

న్యూఢిల్లీ, జులై 9: డిజిటల్ ఇండియా వీక్ 2022 వేడుకల్లో భాగంగా, భారత విజ్ఞాన సంపద మార్పిడి పై మూడు రోజుల వర్చువల్ ఈవెంట్ 2022 జూలై 7న ప్రారంభమైంది. భారతదేశ 1.4 బిలియన్ల జనాభాను డిజిటల్ శకం లోకి తీసుకురావడానికి ఏకీకృత సాఫ్ట్ వేర్ ప్లాట్ ఫారమ్ అయిన ఇండియా స్టాక్- డిజిటల్ ప్రపంచానికి భారతదేశ అత్యంత కీలకమైన సహకారాన్ని ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం ఒక అవకాశం. ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా భాగస్వామ్యాన్ని చూసింది. భారతదేశంలో డిజిటల్ మార్పుకు దోహదపడుతున్న ఇండియా స్టాక్ ప్రాథమిక బిల్డింగ్ బ్లాక్‌లకు ఓరియంటేషన్ ఇవ్వడం లక్ష్యం. ఇండియాస్టాక్.గ్లోబల్ ను గౌరవ ప్రధాన మంత్రి 4, జూలై 2022న ప్రారంభించారు, ఇది ఇండియా స్టాక్ పై ఉన్న అన్ని ప్రధాన ప్రాజెక్టుల ఏకైక భాండాగారం.

ప్రారంభ సెషన్ లో మూడు రోజుల కార్యక్రమం సందర్భాన్ని కేంద్ర ఎం ఇ ఐ టి వై కార్యదర్శి శ్రీ అల్కేష్ కుమార్ శర్మ ప్రస్తావిస్తూ, గత ఎనిమిది సంవత్సరాలలో భారత దేశ డిజిటల్ మార్పు సవాలుతో కూడిన ఇంకా ప్రతిఫలదాయకమైన ప్రయాణం గురించి వివరించారు. ఈ ప్రయాణం డిజిటల్ టెక్నాలజీలలో భారతదేశం నాయకత్వానికి , జనాభా స్థాయిలో డిజిటల్ మార్పు ప్రాజెక్టులను అమలు చేయడంలో దాని అనుభవానికి ఫలవంతమైంది.

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజేష్ గెరా, ఆధార్ , మొబైల్ ను రెండు సేవలుగా విపులీకరించారు, ఇది గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో, జీవన సౌలభ్యానికి, గ్రామీణ /పట్టణ ప్రాంతాలలోని అంతిమ వినియోగదారుని చేరుకోవడానికి, సుపరిపాలనకు దోహదపడింది.

నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అధ్యక్షుడు, సి ఇ ఓ శ్రీ అభిషేక్ సింగ్, ప్రముఖ వక్తలందరినీ స్వాగతించారు, ప్రతి వక్త దేశంలో జనాభా స్థాయిలో డిజిటల్ మార్పు ప్రాజెక్టులను అమలు చేసిన ఒక మార్గదర్శకుడు, నిజమైన అభ్యాసకుడు అనే వాస్తవాన్ని పునరుద్ఘాటించారు,

మొదటి సెషన్ ఇండియా స్టాక్ ప్రధాన 'ఉత్పత్తి అయిన ఆధార్'పై జరిగింది. యూఐడీఏఐ వ్యవస్థాపక సీఈఓ డాక్టర్ ఆర్.ఎస్.శర్మ, యూఐడీఏఐ సీఈఓ డాక్టర్ సౌరభ్ గార్గ్, యూఐడీఏఐ మాజీ చీఫ్ ఆర్కిటెక్ట్ అండ్ అడ్వైజర్ డాక్టర్ ప్రమోద్ వర్మ, ప్రొటీన్ ఈగోవ్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ సురేశ్ సేథి మొదలైన వక్తలు ఇందులో ఉన్నారు. ఈ సెషన్ ను డాక్టర్ సౌరభ్ గార్గ్ మోడరేట్ చేశారు. విభిన్న జనాభా యొక్క అన్ని సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ఆధార్ పరిణామం గురించి ఇందులో మాట్లాడారు. ఈ సవాళ్లను అధిగమించడం ద్వారా ఆధార్ పౌరులకు, ముఖ్యంగా అత్యంత అట్టడుగు, నిరుపేద వర్గాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల సబ్సిడీలు, ప్రయోజనాలు , ఇతర సేవలను నిరంతరాయంగా అందించడం ద్వారా జీవన సౌలభ్యాన్ని కల్పించింది.

ఆధార్ బహుళ బిల్డింగ్ బ్లాక్ లకు కూడా పునాదిగా ఉంది. డిజిటల్ ఐడెంటిటీ, పేమెంట్స్, డేటా ఎంపవర్ మెంట్ , ఓపెన్ ఎకోసిస్టమ్స్ కోసం దేశవ్యాప్తంగా 17కు పైగా లావాదేవీ స్టాక్ లను ప్రారంభించారు.

'యుపిఐ: లీడింగ్ డిజిటల్ పేమెంట్ ఎకోసిస్టమ్ ఇన్ ఇండియా' అనే అంశంపై జరిగిన రెండో సెషన్ లో ఎం ఇ ఐ టి వై అదనపు కార్యదర్శి శ్రీ. అమిత్ అగర్వాల్ పాల్గొన్నారు, ఆయన సెషన్ కి మోడరేటర్ గా వ్యవహరించారు. ప్రైవసీ, వినియోగదారుల రక్షణ , సంభావ్య రిస్క్ మేనేజ్ మెంట్ అంశాలను దృష్టిలో ఉంచుకొని, జనాభా స్థాయిలో సమ్మిళిత ప్రజాస్వామిక పరిష్కారాలను ధృవీకరించే డిజిటల్ ఇండియా కార్యక్రమాలను ఆయన ప్రధానంగా వివరించారు. శ్రీ. దిలీప్ అస్కే, ఎన్ సి పి ఐ ఎం డి. అండ్ సి ఇ ఓ , శ్రీ సుధాన్షు ప్రసాద్, ఆర్ బి ఐ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, యుపిఐ డిజిటల్ చెల్లింపులలో కొత్త ఇన్నోవేషన్ గురించి , దేశంలో ప్రజలు చెల్లింపులు జరిపే విధంగా వాలెట్లు ఎలా విప్లవాత్మకంగా మారాయో వివరించారు.

గత దశాబ్దంలో భారతదేశ పేమెంట్ ల్యాండ్ స్కేప్ వాల్యూమ్ (సిఎజిఆర్ 50%) , విలువ (సిఎజిఆర్ 6%) ద్వారా డిజిటల్ చెల్లింపులకు సంబంధించి అత్యంత అధునాతన చెల్లింపు వ్యవస్థగా అభివృద్ధి చెందింది.

టెక్నాలజీ స్టాక్ ద్వారా విద్యారంగంలో భారతదేశం సాధించిన విజయాలను తెలిపేందుకు ఒక సమాంతర సెషన్ ను కూడా నిర్వహించారు. ఈ సెషన్ లో సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర పి.బెహరా, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జనరల్ శ్రీ విజయ్ కిరణ్ ఆనంద్, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ (డిజిటల్ ఎడ్యుకేషన్), డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ డిపార్ట్ మెంట్ శ్రీ రజనీష్ కుమార్ , ఎన్ సిఈఆర్ టి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏంజెల్ రత్నాబాయి పాల్గొన్నారు. శ్రీ. రజనీష్ కుమార్ నిర్వహించిన ఈ సెషన్ నేషనల్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్కిటెక్చర్ (ఎన్ డి ఇ ఏ ఆర్)) ప్రాముఖ్యతను , దాని సమ్మిళిత, , భద్రత పరంగా గోప్యత , డిజైన్ గురించి వివరించింది. పబ్లిక్, ప్రైవేట్ వాటాదారులు, ,, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహా భాగస్వాములం అంతా అభ్యసన పథంలో ఉత్పాదకంగా నిమగ్నం అయ్యేవిధంగా ఎన్ డిఇఆర్ ఇంటర్ ఆపరేటబుల్ గా ఉంటుంది. అలాగే, ఫ్రేమ్ వర్క్ జీవితకాల రికార్డులను కలిగి ఉండేలా రూపొందించబడింది, తద్వారా అభ్యసనలు భవిష్యత్తులో లీవరేజ్ చేయబడతాయి. అభ్యసన ప్రయాణంలో అంగన్ వాడీ, స్కూళ్లు, నైపుణ్యాలు , ఉన్నత విద్య ఉంటాయి, ఇవన్నీ కలిసి పనిచేస్తాయి, ఇది ప్రీ స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు విద్యార్థి కి అంతరాయం లేని పురోగతిని అందిస్తుంది.

కాగిత రహిత పాలన , మరియు డేటా ఎంపవర్ మెంట్ పై చివరి థీమాటిక్ సెషన్ జరిగింది. దీనిని ఎన్ ఈ జి డి ప్రెసిడెంట్ అండ్ సిఇఒ శ్రీ అభిషేక్ సింగ్ మోడరేట్ చేశారు. ప్రసంగించిన వారిలో ఎన్ ఈ జి డి అడిషనల్ డైరెక్టర్ శ్రీ అమిత్ జైన్, నీతి ఆయోగ్ సీనియర్ అడ్వైజర్ శ్రీమతి అన్నా రాయ్, డిఇపిఎ ఓపెన్ సోర్స్ ప్రోటోకాల్ డెపా.గ్లోబల్ లీడ్ శ్రీ సిద్ధార్థ్ శెట్టి , అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్ శ్రీ అమిత్ సావంత్ ఉన్నారు. డేటా ఎంపవర్ మెంట్ అండ్ ప్రొటెక్షన్ ఆర్కిటెక్చర్ (డిఇపిఎ) ప్రాముఖ్యత ను భారతదేశంలోని పౌరులందరికీ ఆర్థిక శ్రేయస్సు దిశగా డేటా సాధికారత కోసం ఒక సముచిత వ్యూహంగా వివరించారు. అందుకే ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (పిఎంజెడివై) కింద, ఖాతాలు ఆన్ లైన్ లో ఉంటాయిశ్రీని, రూపే డెబిట్ కార్డు లేదా ఆధార్ ఎనేబుల్డ్ సిస్టమ్ (ఏ ఈ పి ఎస్) ద్వారా ఇంటర్ ఆపరేబిలిటీ ఉంటుందనీ చెప్పారు. కెవైసి/ ఇ-కెవైసి ఫార్మాలిటీస్ ఇప్పుడు చాలా సులభం. డేటా సంరక్షణ, భాగస్వామ్యం, అంగీకారం , గోప్యత కు డి ఇ పి ఎ వీలు కల్పిస్తుంది. పౌరులు తమ డేటాను అంతరాయం లేకుండా , సురక్షితంగా యాక్సెస్ చేసుకోవచ్చు . ఇంకా దానిని తృతీయపక్ష సంస్థలతో పంచుకోవచ్చు.

ఇండియా స్టాక్ హైలైట్, మంచి డేటా గవర్నెన్స్‌ని లక్ష్యంగా చేసుకున్న ఎపిఐ సేతు, ఇతర ఇ-గవర్నెన్స్ అప్లికేషన్‌లు , సిస్టమ్‌లతో శీఘ్ర ,పారదర్శక సాఫ్ట్‌వేర్ ఇంటిగ్రేషన్‌ను ప్రారంభించే అంశాలను కూడా ప్యానెల్ చర్చించింది.

వర్చువల్ ఈవెంట్ మొదటి రోజు విజయవంతంగా 19 మంది ప్రముఖ వక్తలతో ముగిసింది - వారంతా సంబంధిత థీమాటిక్ రంగాలలో నిపుణులు. 53 దేశాలలో 5000 మందికి పైగా రిజిస్టర్డ్ పార్టిసిపెంట్లకు వారు తమ అనుభవం , విజ్ఞానాన్ని అందించారు.

అన్ కనెక్ట్ చేయబడ్డ వారిని కనెక్ట్ చేయడం లక్ష్యంగా రెండవ రోజున స్కిల్లింగ్ , డిజిటల్ ఇంక్లూజన్ కోసం హెల్త్ స్టాక్, అగ్రిస్టాక్, టెక్నాలజీ స్టాక్ పై థీమాటిక్ సెషన్ లు జరుగుతాయి- ప్రభుత్వం, పరిశ్రమలు , అకాడెమియా నుండి జాతీయ , అంతర్జాతీయ అభ్యాసకులు 5654 మందికి పైగా రిజిస్టర్డ్ పార్టిసిపెంట్స్ తో ఈ సెషన్ లు నిర్వహిస్తారు. గ్లోబల్ డిజిటల్ ప శ్రీబ్లిక్ గూడ్స్ రిపోజిటరీకి భారత దేశం అందించిన తోడ్పాటు గురించి మాట్లాడేందుకు ఈకార్య క్రమం ఒక నాలెడ్జ్ ఎక్స్ ఛేంజ్ వేదిక గా దోహదపడింది.

కాకతీయుల ఉనికి, పరిపాలను తెలిపేందుకే కాకతీయ వైభవ సప్తాహం : మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, జులై 9 (నేటినిజం ప్రతినిధి): కాకతీయుల ఉనికి, పరిపాలను తెలిపేందుకే కాకతీయ వైభవ సప్తాహం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్అ న్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం, ఇనుగుర్తి గ్రామంలోని కాకతీయ రాజులు నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రి సత్యవతి రాథోడ్ దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ నిర్వహకులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. కాకతీయుల కాలంలో నిర్మించిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో, రామలింగేశ్వర ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ. సీఎం కేసీఆర్ సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాకతీయుల ఉనికి, పరిపాలను ప్రజలకు తెలిపే విధంగా కాకతీయ వైభవ సప్తాహం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

కాకతీయ శిల్పకళా నైపుణ్యానికి దర్పణానికి ఎన్నో ఆలయాలు అద్భుతంగా ఆవిష్కృతమయ్యాయి. కాకతీయ పాలనలో చెరువుల నిర్మాణానికి అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని వినియోగించారన్నారు. కాలను క్రమంలో కొందరి నిర్లక్ష్యం కారణంగా పురాతన ఆలయాలు, చెరువులు కనుమరుగు అయ్యాయి. కేసీఆర్ పాలనలో పురాతన ఆలయాలు, చెరువులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. కాకతీయుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పేరుతో చెరువులను అద్భుతంగా తీర్చిదిద్ది వ్యవసాయానికి పెద్ద పీట వేశారన్నారు. కేసీఆర్ వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల చెరువులు ఎండాకాలం సైతం నిండుకుండను తలపిస్తూ వ్యవసాయ ఆధారిత రైతులకు రెండు పంటలు వేసుకునే విధంగా ఉపయోగపడుతున్నాయన్నారు. ఇనుగుర్తి గ్రామనికి, మండలంగా శుభవార్త త్వరలోనే రాబోతుంది.

లైఫ్‌టైమ్ పార్టీ ప్రెసిడెంట్‌గా వైఎస్ జగన్ ఎన్నిక.. వైసీపీ ప్లీనరీలో నిర్ణయం!

యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైఎస్ఆర్‌సీ) పార్టీ జీవితకాల అధ్యక్షుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఎన్నికయ్యారు. వైయస్సార్సీపీ రెండు రోజుల ప్లీనరీ ముగింపు రోజున ఈ నిర్ణయం తీసుకున్నారు.

కాగా, పార్టీ రాజ్యాంగాన్ని సవరించి, జీవితకాలం అధ్యక్షుడిగా జగన్ ఎన్నికయ్యేలా ప్రక్రియను పూర్తి చేశారు. కాంగ్రెస్‌ను వీడి 2011 మార్చిలో వైఎస్ఆర్‌సీని జగన్ స్థాపించారు. అప్పటి నుంచి పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా వైఎస్ విజయమ్మ కొనసాగుతున్నారు. ఇక.. చివరిసారిగా 2017లో జరిగిన పార్టీ ప్లీనరీలో వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడిగా జగన్ ఎన్నికయ్యారు.

కుటుంబంలో కొనసాగుతున్న విభేదాలు, కొడుకు ఏపీలో, కూతురు మరో పార్టి పెట్టి తెలంగాణలో ఒంటరి పోరాటం చేస్తున్న కారణంగా విజయమ్మ వైఎస్సార్?సీపీ గౌరవ అధ్యక్ష పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు పొరుగు రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి సారథ్యం వహిస్తున్న తన కుమార్తె షర్మిలకు అండగా నిలిచేందుకు పార్టీని వీడుతున్నట్లు ఆమె తెలిపారు.

ఇక.. జీవితాంతం జగన్‌ను పార్టీ చీఫ్‌గా ఉంచేందుకు వైఎస్ఆర్‌సీపీ ఇప్పుడు భారత ఎన్నికల కమిషన్‌ను కోరవలసి ఉంటుంది. ప్రతి రెండేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేకుండా, జీవితకాలం పాటు అధ్యక్షుడిని కలిగి ఉండేందుకు ఇతర రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతీయ పార్టీలు ఇఅఎ ఆమోదం పొందిన కొన్ని ఉదాహరణలను జూఖీఅఖ ఉదహరిస్తోంది.

అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ , జులై 9:తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా నిలుస్తుందని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కార్ఖానాగడ్డ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్‌లో రూ.52లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌తో పాటు నూతన భవన నిర్మాణాన్ని మేయర్ సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ సర్కారు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధుల వరద పారిస్తుందన్నారు.

క్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు రూ.52లక్షల నిధులు కేటాయించడంతో పాటు రీడింగ్ రూమ్, లైబ్రరీ తదితర సదుపాయాలు కల్పించామన్నారు. సమైక్య రాష్ట్రంలో కుల వృత్తులతో పాటు వెనుకబడిన కులాల సంక్షేమం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై పాలకులు పూర్తి నిర్లక్ష్యం చూపారని, గత పాలకుల నిర్లక్ష్యంతో కుల సంఘ భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆరోపించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎడ్ల సరిత, మెండి శ్రీలత, కుర్ర తిరుపతి, మేచినేని అశోక్ రావు, వంగల పవన్, పిట్టల శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కొంపెల్లి రామన్ కుమార్, శ్యామ్ సుందర్, రామ్ కుమార్, రవీందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

117 నంబర్ జీఓ ఎత్తివేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

విజయవాడ, జులై 9: ప్రభుత్వ దురుద్దేశపూర్వకంగా తీసుకొచ్చిన జీఓ నంబర్ 117 ను తక్షణమే ఎత్తివేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి. ప్రతిపక్ష టీడీపీతోపాటు ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. విలీనం పేరుతో ప్రభుత్వం పాఠశాలలను మూసివేసేందుకు కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు.

ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేసేందుకు జగన్ సర్కార్ కుట్రపన్నిందని వివక్ష టీడీపీ నేతలు, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఆరోపించారు. విలీనాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 117 ను తక్షణమే వెనక్కితీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనకాపల్లిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అనకాపల్లి నియోజకవర్గంలోనే 35 ప్రాథమిక పాఠశాలల్ని విలీనం చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆరోపించారు. కాలనీల్లోనే పాఠశాలలు కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరఫరా చేసిన బ్యాగులు నాణ్యతగా ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాగులను రోడ్డుపై విసిరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించిన ధర్నాతో గంటకుపైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

అటు నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి నిరసన చేపట్టారు. ప్రభుత్వం దురుద్దేశంతోనే ఈ ఉత్తర్వులను తీసుకొచ్చిందని ఎస్ఎఫ్ఐ నేత దినేష్ కుమార్ ఆరోపించారు. ఇలాఉండగా, ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వం పేర్కొన్నదని, అయితే ప్రాథమిక పాఠశాలలను శాశ్వతంగా మూసివేయాలని ప్రభుత్వం భావిస్తున్నందున ఈ ఉత్తర్వులను తీసుకొచ్చిందని చెప్పారు. వెంటనే 117 నంబర్ జీఓను సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జోఓకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా ఆందోళనలు కొనసాగాయి.

త్వరలోనే ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

నిజామాబాద్, జులై 9: ఆర్టీసీలో కారుణ్య నియామకాల ద్వారా విడతల వారీగా 1,200 ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ నుంచి తిరుమలకు బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ సిబ్బందికి త్వరలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. తిరుమల తిరుపతి వెంకన్న దర్శనం కోసం రాష్ట్ర వ్యాప్తంగా రోజూ వెయ్యి మందికి రూ.300 ప్రత్యేక శీఘ్ర దర్శన టికెట్లను బుక్ చేసుకొనే వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఇతర వివరాల కోసం టీఎస్ ఆర్టీసీ వెబ్‌సైట్ లిలిలి.బిబతీబిఇనీనిశ్రీతినివ.తిని లేదా టికెట్ బుకింగ్ కౌంటర్లలో ఈ ప్యాకేజీని పొందవచ్చని సూచించారు. క

భారీ వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం అప్రమత్తం

-జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంతా చాలా అప్రమత్తంగా ఉండాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జులై 9 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశ లలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని అన్నారు..జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులకు ఆదేశించారు.వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో స్థానిక పోలీసులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ.. ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు..జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని జిల్లా ఎస్పీ కోరారు...

ఏమైనా సంఘటనలు జరిగితే డయల్ 100 సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడుతం అని అన్నారు..

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విధ్యుత్, రెవెన్యూ, ఆర్ డ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలుతీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులకుఆదేశించారు.రెండు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.

పలు ఎంఎంటీఎస్ సర్వీసుల రద్దు..

హైదరాబాద్, జులై 9: నిర్వహణ పనులు జరగుతు నేపథ్యంలో ఆదివారం పలు ఎంఎంటీఎస్ సర్వీసులను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈమేరకు ఆ సంస్థ చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.

లింగంపల్లి- హైదరాబాద్, హైదరాబాద్-లింగంపల్లికి నడిచే 18 సర్వీసులు, ఫలక్‌నామా-లింగంపల్లి, లింగంపల్లి-ఫలక్‌నామాకు నడిచే 14 సర్వీసులను ఒక రోజు నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. దీంతో., వివిద కారణాల చూపి దక్షిణ మధ్య రైల్వే నగరంలోని ఎంఎంటీఎస్ సర్వీసులను తరుచూ రద్దు చేస్తోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

మూడేళ్లలోనే మేనిఫెస్టోలోని 95శాతం హామీలు అమలు.. జగన్

అమరావతి, జులై 9: మూడేళ్లలోనే మన మేనిఫెస్టోలోని 95శాతం హామీలను అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్లీనరీలో సీఎం జగన్ మాట్లాడుతూ? మేనిఫెస్టోలో చెప్పింది చేశామంటేనే వచ్చే ఎన్నికల్లో జగన్ కు ఓటేయమని చెబుతున్నామన్నారు. చంద్రబాబు హయాంలో రూ.15వేల కోట్లు కూడా రుణాల మాఫీ చేయలేదన్నారు. బాబు హయాంలో సున్నా వడ్డీ పథకాన్ని పూర్తిగా తీసేశారన్నారు. గత ప్రభుత్వం బకాయిలను మన నెత్తిన పడేసి వెళ్లిపోయిందన్నారు. మూడేళ్లలో ఒక్క రైతు భరోసా పథకం మీద రూ.23,875కోట్లు ఖర్చు చేశామన్నారు. చంద్రబాబు ప్రైవేటు స్కూళ్ల కోసమే పనిచేస్తారన్నారు. మనం ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేట్ విద్య అందించేందుకు పనిచేస్తున్నామన్నారు.



కార్టూనిస్ట్ శేఖర్
మెమోరియల్ అవార్డు-2022
స్మృతి సభ

అవార్డు గ్రహీత
శ్రీ సురేంద్ర
ప్రముఖ కార్టూనిస్టు

అధ్యక్షత:
డా.ఎస్.రఘు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉ.వి.వి.

ముఖ్య అతిథి
డా. కె.వి. రమణాచారి
సలహాదారులు, తెలంగాణ ప్రభుత్వం

శేఖర్ స్మారకోపన్యాసం:
డా. సీతారాం
కవి, విమర్శకులు

విశిష్ట అతిథులు:
శ్రీ జూలూరు గౌరీశంకర్
అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి
శ్రీ చలకాని వెంకట్ యాదవ్
బార్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ హైకోర్టు
శ్రీ శంకర్ పామర్తి
కార్టూనిస్టు, సాక్షి
శ్రీ కూరెళ్ల శ్రీనివాస్
చిత్రకారులు
శ్రీమతి చంద్రకళా శేఖర్

నిర్వహణ
శేఖర్ కుటుంబ సభ్యులు, మిత్రులు &
ఫోరం ఫర్ పొలిటికల్ కార్టూనిస్ట్స్

సమయం & వేదిక
17-07-2022, ఆదివారం
ఉదయం 10:30 గం.నుంచి
ప్రెస్ క్లబ్, సోమాజీగూడ
హైదరాబాద్

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి.
-మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు
-అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు
-రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జులై 9 (నేటినిజం ప్రతినిధి): అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందునభారీ వర్షాల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

అన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. అవసరమైతేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని చెప్పారు.జిల్లాలో భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే నది తీరా గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను నదులలోకి,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు.వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ.. ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు..జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.ఏమైనా సంఘటనలు జరిగితే సమాచారం అందించండి

అత్యవరమైతే తప్ప బయటకి వెళ్లోద్దు

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా,విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, రెవెన్యూ, ఆర్ డ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.మరోరెండు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటుందని, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.

జల వనరుల లో నీటి మట్టాలు కని పెట్టుకొని ఉండాలి

జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ నీటి పారుదల అధికారులను ఆదేశించారు.

అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ... ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-పోలీస్ సబ్ డివిజన్ అధికారి నాగేంద్ర చారి

రాజన్న సిరిసిల్ల, జులై 9 (నేటినిజం ప్రతినిధి): భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సబ్ డివిజన్ అధికారి నాగేంద్ర చారి అన్నారు. ఈ సందర్భంగాభారీ వర్షాల నేపథ్యంలో వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, ప్రజలకు పలు సూచనలతో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూపాత ఇండ్లలో నివాసం ఉండరాదని, కూలే అవకాశమున్న వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు ఎలక్ట్రికల్ షాక్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని తాకరాదని అన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే సమయంలోను విద్యుత్ స్తంభాలు మీటర్లు స్టార్టర్లను తాకరాదని వాగులు, కాలువలు వరద ప్రవాహంతో ఉన్నందున వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని తెలిపారు. అవసరమైతే తప్ప ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. తీవ్ర వర్షా ప్రభావం ఉన్నందున పిల్లలు బయటకు వెళ్లకుండా చూసుకోవాలని నీటిలో ఆడేందుకు సరదాగా వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. నీటితో నిండి ఉన్న చెరువులు, కుంటల వద్దకు చూసేందుకు వెళ్లరాదని, వర్షం నీటితో తడిసి ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

ఏదైనా అత్యవసరం ఉన్నట్లయితే వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి, సంబంధిత మండల పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కరాటే టెక్నికల్ కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు..

-హర్షం వ్యక్తం చేసిన కరీంనగర్ కరాటే సీనియర్ ఇన్స్పెక్టర్ సురభి వేణుగోపాల్, అన్వేష్

కరీంనగర్, జులై 9: (నేటినిజం ప్రతినిధి): అఖిల భారత కరాటే ఛాంపియన్‌షిప్ టెక్నికల్ కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు నియమితులైనట్టు తెలంగాణ గోజూర్యు చీఫ్ఇన్స్పెక్టర్, కరీంనగర్ కరాటే సీనియర్ మాస్టర్ సురభి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ 2022 జూలై 15 నుండి 16 జూలై 2022 వరకు బిలాస్‌పూర్ (ఛత్తీస్‌గఢ్)లో జరగనుండగా, ఛత్తీస్‌గఢ్ ఒలింపిక్ అసోసియేషన్, కరాటే అసోసియేషన్ ఆఫ్ చత్తీస్‌గఢ్ సంయుక్తంగా ఈ క్రీడా పోటీలను నిర్వహించనున్నాయి. బిలాస్‌పూర్‌లోని ఇండోర్ స్టేడియం స్టేట్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగే ఛాంపియన్‌షిప్ కోసం జంషెడ్‌పూర్‌కు చెందిన షిహాన్ ఎల్ నాగేశ్వర్ రావును మూడు దశాబ్దాలకు పైగా క్రీడతో అనుబంధం ఉన్న బ్లాక్ బెల్ట్‌ను ఛత్తీస్‌గఢ్ ఒలింపిక్ అసోసియేషన్ టెక్నికల్ కార్యదర్శిగా ఎంపిక చేసింది. టాటా స్టీల్ కరాటే ట్రైనింగ్ సెంటర్‌లో చీఫ్ కోచ్, హోనీ జార్ఖండ్ రాష్ట్ర కరాటేడో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ఎల్ నాగేశ్వర్ రావు ఇటీవల ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ కరాటే ఈవెంట్‌లకు రిఫరీగా ఎంపికయ్యారు. నాగేశ్వర్‌రావు నేతృత్వంలో జార్ఖండ్ జట్టు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటుంది. జార్ఖండ్ జట్టు అనేక పతకాలు సాధించి రాష్ట్రానికి అవార్డులు తీసుకురావాలని రావు ఆకాంక్షించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భాగేల్ ఛత్తీస్‌గఢ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడా ఈ టోర్నీని ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు. భారతదేశం నలుమూలల నుండి సుమారు 2400 మంది కరాటేకులు ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని రావు తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్ 300 మంది అర్హత కలిగిన జాతీయ, అంతర్జాతీయ రిఫరీ, న్యాయమూర్తుల క్రింద నిర్వహించబడుతుంది. కాగా నాగేశ్వరరావు నియామకం పట్ల కరీంనగర్ కరాటే సీనియర్ ఇన్స్పెక్టర్ సురభి వేణుగోపాల్ ,అన్వేష్ హర్షం వ్యక్తం చేశారు.

నిజామాబాద్‌లో భారీ వర్షాలు.. అధికారులతో మాట్లాడిన మంత్రి ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, జులై 9: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాల అధికార యంత్రాంగాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్రమత్తం చేశారు.

ఆటా మహాసభల నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి.. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్‌తో ఫోన్లో మాట్లాడారు. ఉభయ జిల్లాల్లో కురుస్తున్న వర్షాల పై ఆరా తీశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సూచనల మేరకు అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఉభయ జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బందిని 24 గంటలూ అలర్ట్‌గా ఉంచడంతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు ఆయా జిల్లాల కేంద్రాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక వర్షపాతం నమోదు కావడం పట్ల జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న కారణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, ఆరోగ్య శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతోపనిచేయాలన్నారు.

ముఖ్యంగా విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పూర్తి అప్రమత్తతో ఉండాలన్నారు. తెగిపోయిన విద్యుత్ వైర్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద జాగ్రత్తగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా గ్రామ లైన్ మెన్లు, ఎ.ఈ లు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి రెండు గంటలకు ఓసారి జిల్లా స్థాయి అధికారులకు సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

అట్లాగే ఎగువన మహారాష్ట్రలో కూడా భారీ వర్షాల కురుస్తున్న కారణంగా గోదావరికి కూడా ఉధృతంగా నీరు చేరుతున్న నేపథ్యంలో పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు కూడా నీటి ప్రవాహ లెక్కలు గంటకోసారి వెల్లడించాలని, గేట్లను ఎత్తి నీటిని వదిలే సందర్భంలో కింద ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల అత్యవసర సేవల రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంప్రదించడానికి కంట్రోల్ రూంలో ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసి, దానిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని చెప్పారు.చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, స్థానిక ప్రజాప్రతినిధులను ఇందులో భాగస్వామ్యం చేసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు కూడా అనవసరంగా ఇళ్ల నుండి బయటకు రావొద్దని మంత్రి వేముల విజ్ఞప్తి చేశారు. అధికారుల సూచనలు పాటించి ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్త చర్యలకు సహకరించాలని కోరారు.

భయం భయంగా గ్రేటర్ ప్రజలు..

హైదరాబాద్, జులై 9:మహానగర వాసుల్లో మళ్లి వణుకు పుడుతోంది. దాదాపు 5 సెం.మీ వర్షపాతానికే అతలాకుతలమయ్యే రోడ్లు.. భారీ వర్షాలతో ప్రజలు బిక్కు బిక్కుమంటూ గడపాల్సిన రోజులొచ్చాయి. గత 2020, 2021లో కురిసిన వర్షాలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్న నగరవాసులు మళ్లి పాత రోజులను తల్చుకుంటేనే భయంతో గజగజ వణికిపోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళితే, తిరిగి క్షేమంగా చేరుకుంటామో.? లేదో.? అనే పరిస్థితులు నగరంలో తలపిస్తున్నాయి.

మహానగర పరిధిలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పాత పరిస్థితులను పునరావృతం చేస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న తరుణంలో భారీనుంచి అతి భారీవర్షాలు పడనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడంతో పాటు రెడ్ అలెర్ట్‌ను జారీ చేయడం గమనార్హం. 2020 సంవత్సరంలో అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాలతో పాత రికార్డులన్నీ బ్రేక్ అయిన సంగతి తెలిసిందే. గత వందేళ్లలో అంటే 1903లోచివరిసారి భారీస్థాయిలో వర్షం పడినట్టు వాతావరణ శాఖ అధికారులు గతంలోనే వెల్లడించిన విషయం విధితమే. దీంతో నగరంలో వర్షం పడితే ఎలా అంటూ ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు చాలా చెరువులను ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపట్టడంతో భారీవర్షాలు కురిసిన ప్రతి సంవత్సరం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మరోవైపు చెరువుల పటిష్టతకు నియమించిన కమిటీ చెరువుల పరిస్థితిపై నివేదిక రూపొందించినా క్షేత్రస్థాయిలో పనులు పట్టాలెక్కడం లేదు.

గతంలో కురిసిన కుండపోత వర్షాలతో వాటర్ బోర్డు మురుగు నిర్వహణ విషయంలో కనబరుస్తున్న చిత్తశుద్ధి బయట పడిన సంగతి తెలిసిందే. గ్రేటర్ పరిధిలో నాలాలు, మ్యాన్‌హోల్స్ ఉప్పొంగి ప్రవహించి ప్రధాన రోడ్లపైకి వస్తున్న పరిస్థితులకు నేటికీ చెక్ పడటం లేదనే విమర్శలున్నాయి. కాంక్రీట్ జంగల్‌ను తలపిస్తున్న రోడ్లు ఒకవైపు, కురిసిన వర్షం భూమిలోకి ఇంకే విధంగా చేయకపోవడం, ఇలా చెప్పుకుంటూ పోతే కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు చందంగా తయారైంది నగరం పరిస్థితి. నగరంలో మురుగునీటిని శుద్ధి చేసే ఎస్టీపీలు లేకపోవడంతో పాటు, మరోవైపు కొత్త ఎస్టీపీల నిర్మాణాలు చేపట్టినా అమల్లోకి రాకపోవడంతో సమస్యలు పునరావృతం కానున్నాయనే ప్రచారం నెలకొంది. ప్రస్తుతం 18చోట్ల ఉన్న 172 ఎంఎల్‌డీ మురుగునీటిని శుద్ధిచేసే సామర్థ్యం ఉన్న ఎస్టీపీలు ఉండటంతో ప్రస్తుతం అవటర్ వరకు మురుగునిర్వహణ బాధ్యతను బోర్డు చూస్తున్న వేల ఎం.ఎల్.డి మురుగునీటి ప్రతినిత్యం ప్రధాన రోడ్లపైకి వస్తుండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతుండటం గమనార్హం.

హైదరాబాద్‌లో 14,693 ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. డేటా వివరాలు వెల్లడించిన నైట్‌ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్, జులై 9: హైదరాబాద్‌లో ఈ ఏడాది జనవరి-జూన్‌లో 14,693 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2011 తర్వాత అంతకుమించి ఇళ్ల విక్రయాలు జరిగింది ఇప్పుడే. 2013 నుంచి ఇళ్ల ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ ఆరునెలల్లో 4శాతం ప్రియమయ్యాయి. దేశవ్యాప్తంగా 8నగరాల్లో రికార్డు స్థాయిలో ఇళ్ల విక్రయాల్లో 60శాతం వృద్ధి నమోదైంది. తొమ్మిదేళ్ల గరిష్ట స్థాయిలో విక్రయాలు జరిగాయని స్థిరాస్తి సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. ఐటీ రంగంపై కోవిడ్ ప్రభావం పెద్దగా లేకపోవడంతో హైదరాబాద్‌లో ఇళ్లకు డిమాండ్ కొనసాగుతోందని విశ్లేషించింది. ఇటీవల వరకు గృహ రుణ వడ్డీరేట్లు తక్కువగా ఉండటం కలిసొచ్చిందని పేర్కొంది. మున్ముందు సవాళ్లు ఎదురయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్ స్థిరాస్తి రంగంలో గృహ నిర్మాణ రంగ వాటా 62శాతంగా ఉంది. కొత్తగా 21,356 ఇళ్లు నిర్మితమవుతున్నాయి. వార్షిక వృద్ధి 28శాతంగా ఉంది.

2021 తొలి అర్ధభాగంలో 16లక్షల చ.అ. మేర కార్యాలయ భవనాల లీజింగ్ జరగ్గా.. 2022 ఇదే సమయంలో 32లక్షల చ.అడుగులకు పెరిగింది. పూర్తయిన నిర్మాణాలు 53లక్షల చ.అ. కు చేరాయి. వార్షిక వృద్ధి 62శాతంగా ఉంది. అద్దెలు 3శాతం పెరిగాయి.

అమర్‌నాథ్‌లో తెలంగాణ యాత్రికులు.. సేఫ్‌గా ఉన్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్

హైదరాబాద్, జులై 9:అమర్‌నాథ్‌లో నిన్న సంభవించిన క్లౌడ్ బ్రస్టింగ్‌తో ఒక్కసారిగా వరద పోటెత్తంది. ఈ అనుకోని ఘటనకు వేలాది మంది ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఒక్కసారిగా వరద ముంచుకు రావడంతో పెద్ద ఎత్తున టెంట్లు, సామగ్రి కొట్టుకుపోయాయి. అయితే తెలంగాణకు చెందిన చాలామంది ఈ యాత్రకు వెళ్లిన వారిలో ఉన్నారు. వారంతా నిన్నటి ఘటనకు సాక్ష్యంగా నిలుస్తున్నారు. తమ కండ్లముందే వరదలో వందలాది మంది కొట్టుకుపోవడం చూశామని, తాము ఓ ప్రదేశంలో సేఫ్‌గా ఉన్నామని వారు ఇవ్వాల ఫోన్‌లో తమ కుటుంబ సబ్యులు, రిలేటీవ్స్‌కి ఫోన్‌లో సమాచారం అందించారు.

జమ్మూ కశ్మీర్‌లోని అమర్‌నాథ్‌లో నిన్న సాయంత్రం భారీ వర్షాలతో వరద పోటెత్తింది. దీంతో పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది యాత్రికులు వరదల్లో కొట్టుకుపోయాయరు. అకస్మాత్తుగా వచ్చిన వరదలతో వేలాది మంది అక్కడే చిక్కుకుపోయారు. ఈ క్రమంలో తెలంగాణకు చెందిన పలువురు యాత్రికులు సైతం అమర్‌నాథ్ లో చిక్కుకుపోయారు. జనగామ జిల్లాకు చెందిన తాడూరి రమేశ్, సత్యనారాయణ, పల్లెల లక్ష్మీనరసయ్య, సిద్ధి లక్ష్మి దంపతులు అక్కడే ఉండిపోయారు.

ఈ నలుగురు ఈ నెల 3న ఢిల్లీకి బయలుదేరారు. అక్కడి నుంచి మరో ట్రైన్‌లో జమ్మూ వరకు వెళ్లారు. ఆ తర్వాత వాహనంలో పహిల్గామ్ వెళ్లి.. అక్కడి నుంచి కాలినడకన అమర్‌నాథ్ చేరుకున్నారు. కిలోమీటర్ దూరంలో ఉన్న సమయంలో వరద నీరు పోటెత్తడంతో ఆర్మీ ఈ యాత్రను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని తమ బంధువులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం రాత్రంతా చిమ్మచీకట్లో భయం భయంగా గడిపినట్లు శనివారం ఫోన్ ద్వారా తెలిపారు.

అలాగే.. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్, మహేందర్‌తో పాటు మరో ఆరుగురు మిత్రులు కలిసి అమర్‌నాథ్ యాత్రకు వెళ్లారు. సాయంత్రం గుహ వద్ద జరిగిన వరద ప్రవాహానికి దగ్గరలోనే ఉన్నామని, తమ కళ్ల ఎదుటే ప్రమాదం జరిగిందని వారి బంధువులకు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం భద్రతా బలగాలు తమను సురక్షిత ప్రాంతానికి తరలించాయని, తామంతా క్షేమంగానే ఉన్నట్లు సమాచారం ఇచ్చారు.

2లక్షల ఈవీల అమ్మకాలే లక్ష్యం -మహీంద్రా ఈవీ ప్రణాళికలు

న్యూఢిల్లీ, జులై 9: ప్రముఖ వాహన సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా 2027 నాటికి రెండు లక్షల విద్యుత్ వాహనాలను అమ్మాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ భారీ ఎత్తున విద్యుత్ వాహనాల తయారీ రంగంలోకి ప్రవేశిస్తుందని తెలిపింది. విద్యుత్ వాహనాల విషయంలో పరిశోధనా, డిజైన్, టెక్నాలజీ అభివృద్ధి పై 1 బిలియన్ డాలర్లు పెట్టుబడిగ